# మహిళ సంక్షేమంలో తెలంగాణ అగ్రస్థానం




8లో..

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 14, జూన్, 2023 16 పేజీలు

## మహబూబాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత..

# పేదల గుడిసెలు కూల్చివేత







**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా కలెక్టరేట్ సమీపంలో ప్రభుత్వ భూమిలో వెలసిన గుడిసెలను అధికారులు తొలగించారు. 255/1 సర్వే నంబర్ లోని పదెకరాల భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను మున్సిపల్ రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తొలగింపును అడ్డుకునేందుకు పేదలు యత్నించడంతో భారీగా పోలీసులు మోహరించారు. ఈ క్రమంలో అధికారులతో గుడిసెవాసుల వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు వెళ్ళిపోవాలంటూ గుడిసెవాసులు ఆందోళన చేపట్టారు. గుడిసెవాసులను బలవంతంగా పోలీసులు నెట్టివేసి గుడిసెలు తొలగించారు. కాగా అధికారులు పేదలు వేసుకున్న గుడిసెల తొలగింపు ప్రక్రియ చేపట్టడం ఇది నాలుగోసారి.

## భూకబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపీ కవితలు జైలుకే : బెల్లయ్యనాయక్



2 లో..

**ప్రభావార్తప్రతినిధి, మహబూబాబాద్:** 150 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలలోకి వస్తుందని మానుకోటలో భూకబ్జాదారుల లిస్టులో మొదట ఎమ్మెల్యే శంకర్‌నాయక్,ఎంపి కవితలను కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపడం ఖాయమని అల్ఇండియా అదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ప్రవేట్‌గా మార్చి పట్టాలు జారీ చేసిన రెవిన్యూ అదికారులు కూడా జైలుకు వెళ్లక తప్పదన్నారు.

## మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

### మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి సత్యవతి



8లో..

కేసముద్రం, జూన్ 13, ప్రభాతవార్త

రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందని, మహిళల అభివృద్ధి కొరకు దేశంలో ఎక్కడ లేని విధంగా ఇప్పటి వరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర మహిళా శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే

## ప్రొటోకాల్ పేరుతో మహిళా కౌన్సిలర్‌కు అవమానం

### అలిగి సభ నుండి వెళ్లిపోయిన దార్ల రమాదేవి




16లో..

## మహిళ భావి తరానికి స్ఫూర్తి

### మహిళల రక్షణకు ప్రత్యేంగా షీ టీమ్ ఏర్పాటు

### స్వశక్తి మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

### తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవంలో జిల్లా అదనపు కలెక్టర్



8లో..

ఏటూర్‌నాగారం,జూన్ 13, ప్రభాతవార్త:

మహిళ అనేది భావి తరానికి స్ఫూర్తి అని, ఆరోగ్యం భాగా ఉంటేనే గమ్యం చేరగలమని, మహిళల సంక్షేమం పై అమలవుతున్న పథకాలు చాలా బాగున్నాయని,జిల్లా అధనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఏటూర్‌నాగారం మండలంలోని శ్రీనివాస భాను హాస్పిటల్ , బస్టాండ్ వద్ద గల శ్రీనివాస కళ్యాణ మండపలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి

# మహబూబాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత... పేదల గుడిసెలు కూల్చివేత





(మొదటి పేజీ తరువాయి..)

మానుకోట జిల్లా కేంద్రంలో దాదాపుగా 4వేల ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూమి ఉంది అయితే రాజకీయ పార్టీల నాయకులు అధికారుల అండతో అందిన కాడికి బుక్కింద్రు ఇంకా అదే పనిలో ఉంద్రు వీళ్లకు అదికార పార్టీ అండదండలు ఆపై అధికారుల సహకారం నిండుగా ఉండటంతో చెరువులతోసహ మింగుతుంద్రు ఈ విషయం అధికారులకు తెలిసినా చర్యలు తీసుకునే సహసం చెయ్యడం లేదంటేనే ప్రభుత్వ అండదండలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్దం చేసుకోవచ్చు. కుటుంబాలు పెరగడంతో ఉన్న ఇంటి స్థలం సరిపోక పేదలు కొనలేక ప్రభుత్వస్థలాలు ఉంటే అక్కడ గుడిసె వేసుకుని తల దాచుకోవడాని ప్రయత్నిస్తే చట్టం కుదరదు అంటుంది. గుడిసెలు వేసుకున్న వారిపై దాడులు కేసులు జెసిబి, డోజర్లతో గెడెసెలను కూల్చివేస్తున్నారు. పేదలు ప్రతిఘటిస్తే వారిపై కేసులు. అయితే కలెక్టర్ కార్యాలయం వైపుగా రోడ్డుకు కిలోమీటరు దూరంలో 255 సర్వేనెంబరు ప్రభుత్వభూమిలో ప్రదానంగా ఎస్సీ ఎస్టీలతో పాటు కొందరు బీసీకులాలవారు 3నెలలక్రితం గెడిసెలు వేసుకుని అక్కడే ఉంటున్నా ఇప్పటికి 4నుంచి 5సార్లు తొలగించె ప్రయత్నం చేసినా సాద్యం కాలేదు. దాదాపు 3వేలమంది గెడిసెలు వేసుకుని ఉండటంతో ప్రభుత్వం ఈ గుడిసెలను ఏ విదంగా నైనా తొలగించాలని కంకణం కట్టుకుని ఉండటంతో మంగళవారం తెల్లవారు జామున దాదాపు 500వందలనుంచి 600వందమంది పోలీసులు మోహరించి ఒక్కసారిగా గుడిసెలపై పడి జెసిబితో డోజర్లతో తొలగించడం చెయ్యడంతో దళితులు ఎస్టీలు అడ్డుపడగా అందరిని అరెస్ట్‌చేశారు. బలవంతగా గుడిసెలను తొలగించారు. అయితే ఇదే ప్రభుత్వం ప్రభుత్వ భూమి రక్షణ కోసం పేదలగుడెసెలను తొలగించింది. కాని ఇదే జిల్లాకేంద్రంలో ప్రభుత్వ భూములను అక్రమించుకుని దర్జాగా అమ్మకాలు చెయ్యడం చేస్తుంటే వారిని ఎందుకు కట్టడి చెయ్యరు అ భూములను ఎందుకు స్వాదీనం చేసుకోరు అనేది ఈ పేదల ప్రశ్న మాకు ఒక నాయ్యం అదికార పార్టీ అండదండలు ఉన్నోళ్లకు మరోన్యాయమా, చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వమే దళితులకు ఎస్టీలకు 3ఎకరాలు ఇస్తామని చెప్పి ఓట్లుదండుకుని అదికారంలోకి వచ్చి మాటమార్చాడం మీకే సాద్యమైందని, కాని కెసిఆర్ మాటలు నమ్మి ఓట్లుఓస్తే మోసం చేశాడని ఇవ్వకపోతే ఇవ్వక పోయినవు కనీసం 30గజాలలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే ఈ దౌర్జన్యం ఏమిటి మీరు అమ్ముకోడానికి మాత్రం ప్రభుత్వ భూమి అవసరం. కాని పేదలకు మాత్రం అవసరంలేదా, అని ప్రశ్నించారు. గుడెసెలు తొలగించినా తాము ఇక్కడి నుండి పోయే ప్రసక్తేలేదని నిలువనీడకోసం జానెడు జాగకోసం ప్రాణాలైనా ఇస్తాం గాని ఈ భూమిని విడిచి వెళ్లె ప్రసక్తే లేదని అన్నారు.



## కలెక్టర్ ఎస్సీ ఎస్టీ బిసిల వ్యతిరేకి

## మానుకోట జిల్లాకు కలెక్టర్‌గా పనికిరాడు

## రియల్ ఎస్టేట్ వ్యాపారులకోసమే తొలగింపు

## దశాబ్దిఉత్సవాలలోమహిళలపై దాడులు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సిపియం

నిరుపేదలు నిలువనీడ కోసం గుడిసెలు వేసుకుంటే దౌర్జన్యంగా వందలాదిమంది పోలీసులు వచ్చివిద్వంసం సృషించడంతో పాటు మహాళా వారోత్సం రోజుననే మహిళలపై దాడులు చేసి ప్రజలను భయబ్రాంతులకు గురిచెయ్యడంపై సిపియం కేంద్రకమిటి సభ్యులు జినాగయ్యతో పాటు జిల్లాకమిటి ప్రభుత్వతీరు, అదికారుల అతిఉత్సహం కనపర్చి పేదలపై వారికి ఉన్న వ్యతిరేకతను చాటుకున్నారని అరోపించారు. మంగళవారం గుడిసెలను ద్వంసం చేసిన ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ బిసిల వ్యతిరేకని ఈ కలెక్టర్ ఈ జిల్లాకు పనికిరాడని కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారులకోసం ఈ పేదలగుడెలను బలవంతగా తొలగిస్తున్నారని కలెక్టరు తీరుపై మండిపడ్డారు. మెజార్టీప్రజలపక్షాన ఉండాలిన కలెక్టర్ అందుకు విరుద్దంగా ఉంటున్నాడని ఈ జిల్లాలో ఎస్టీలు దళితులు బిసిలు అదికంకగా ఉంటే వారిపైననే దాడులు చేస్తున్నాడని అరోపించారు. పేదలకు ఇండ్లపట్టాలు ఇవ్వాలని మంత్రిని ఎమ్మెల్యేనుకలిసి విన్నవించినా ఫలితం లేకపోగా ఎస్సీ ఎస్టీ బిసిలపైననే పోలీసులతో దాడులు చేయించారని మంత్రికి ఎమ్మెల్యేకు రాజకీయ భవిష్యత్తు అందకారం కావడం తథ్యమన్నారు. ఒకవైపు మంగళవారం బతుకమ్మలతో ఊరేగింపు అట్లనే మహాళలను సన్మానం చేసి రోజుననే మీప్రభుత్వ పోలీసులతో మహిళలపై దాడులు చేయించారని ఇదే మహిళలకు బిఅర్ఎస్ ప్రభుత్వం ఇచ్చెగౌరవమా ,అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపియం జిల్లానాయకులు సూర్నపు సోమయ్య, గునిగంటిరాజన్న అల్వాలవీరన్న సమ్మెటరాజమౌళి తదితరులు ఉన్నారు.

# తూర్పులో ఘనంగా మహిళా సంక్షేమ దినోత్సవం



## కేసిఆర్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

## తూర్పులో మహోజ్వల స్థితిలో మహిళా మణులు

## ఆకట్టుకుంటున్న మహిళ సాంస్కృతిక ప్రదర్శనలు

## తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో మహిళా మనుల మహోజ్వల పరిస్థితి కొనసాగుతుందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సగర్వంగా చాటిచెప్పారు. నియోజకవర్గంలో దాదాపు ఒక లక్ష 20వేలకు పైగా మహిళలు ఉండగా వారిలో దాదాపు 90వేల మంది వరకు స్వయం సహాయక గ్రూపుల్లో కొనసాగుతూ ఆర్థికాభివృద్ధి దిశగా ప్రయనిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉర్సు గుట్టవద్ద గల ఆకుతోట ఫంక్షన్‌హాల్‌లో మహిళా సంక్షేమ దినోత్సవం ఘనంగా జరిగింది. మొట్టమొదట ఎమ్మెల్యే నరేందర్‌తో కలిసి నగర మేయర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ గతంలో కేవలం స్వయం సహాయక సంఘాల్లో 8742 మంది మాత్రమే ఉండగా ఇప్పుడు 8934 గ్రూపుల్లో 89340 మంది వరకు సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. మహిళ ఆర్థిక స్వలంభన కోసం స్వయం సహాయక గ్రూపులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నట్లు చెప్పారు. గతంలో 3643మంది మహిళలు వీది వ్యాపారంలో కొనసాగుతుండగా ఇప్పుడు ఆ సంఖ్య 39829కి చేరిందన్నారు. ఈ క్రమాన్ని పరిశీలిస్తే ఆడపడుచులు పెద్ద సంఖ్యలో చిన్న వ్యాపార్లోకి ప్రవేశించిన విషయం అర్థమవుతుందన్నారు. మహిళల కోసం కేసిఆర్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు అసమాన్యంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రూపాయి ఖర్చు కాకుండా విద్య, వైద్యం, పౌష్టికాహారంతో పాటు కళ్యాణలక్ష్మితో పాటు, కేసిఆర్ కిట్, ఉచిత ప్రసూతి, అమ్మాయి పుడితే 13వేలు ప్రసూతి కోసం ఆసుపత్రికి వచ్చిపోయేందుకు వాహన సౌకర్యం ఒంటరి మహిళలకు ఆర్థికంగా బిఆర్ఎస్ ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. బాలికలు, మహిళల గురుకుల పాఠశాలలు నాలుగు, మైనార్టీల ఆడపిల్లల కోసం రెండు గురుకులాలు నియోజకవర్గంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో విద్యార్థిపై సుమారు రూ.1.20లక్షలు వారి చదువు కోసం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల సీఎం కప్ పేరిట నిర్వహించిన క్రీడా పోటీల్లో బాలికలు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు పథకాలను గెలుపొంది తూర్పు నియోజకవర్గానికి వన్నె తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, డిప్యూటి మేయర్ రిజ్వానా షమీమ్‌మసూద్, ఆర్డీవో మమేందర్‌జీ, డిడబ్ల్యూవో శారద మెప్మా పీడీ రేణుక, డిప్యూటి ఎస్వో ఇందిరా, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ వసుద, సిడిపివో విశ్వజ, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, కావటి కవితి రాజుయాదవ్, బోగి సువర్ణ, బస్వరాజు, శిరీష, గుండు చందన, ముష్కమల్ల అరుణ సుధాకర్, పోశాల పద్మ, ఓని స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



# భూకబ్జాలకు పాల్పడుతున్న

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ భూములను కబ్జాపేరుతో జడ్‌పిటిసి మేకపోతుల శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్లాట్లు అమ్ముకుంటున్న పరిస్థితి మానుకోట పట్టణంలో ఉందని అన్నారు. అదికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు కూడా కలెక్టర్‌కు పిర్యాదు చేశారని అరోపించాడు. వాళ్ల భూముల జోలికి పోలేని అదికారులు పేదలు గుడిసెలు వేసుకుంటే మాత్రం ద్వంసం చేశారు. ఎమ్మెల్యే యంపి అదికారులు కలిసి బలవంతంగా గుడిసెలను తొలగించారని కాని కాంగ్రెస్ ఈ గుడిసెవాసులకు అండగా ఉండటమే గాక తమ ప్రభుత్వం వచ్చినతర్వాత ఇండ్లుకట్టుకోవడాని పేదలు వేసుకున్న చోటనే 5లక్షలు సహాయం అందించి ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీజడ్‌పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు .నాయకులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, పెరుమాండ్ల గుట్టయ్య. వెంట్‌నాయక్, సురేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్‌లను అవమానించడం ప్రభుత్వ తీరు సరైనది కాదు

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి ప్రభాతవార్త:

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా ప్రభుత్వం ముదిరాజ్ కులాన్ని అవమానించిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.1లక్ష ఆర్థిక సాయం అందజేసే జాబితాలో ముదిరాజ్ కులాన్ని పొదపర్చకపోవడంలో ఆంతర్యం ఏమిటని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మంగళవారం మండల కేంద్రంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కావాలనే జాబితాలో చేర్చలేదని విమర్శించారు. ఏ స్థాయిల తప్పిదం జరిగిందో సమీక్షించి వెంటనే ముదిరాజ్లకు కూడా రూ.లక్ష ఆర్థిక సాయం అందించేలా నిబంధనలు రూపొందించాలని కోరారు.



# ఆటోడ్రైవర్ నిర్లక్ష్యంతో నిండుప్రాణం బలి

**- ప్రమాదంలో ఒకరి మృతి**

**- ఐదుగురికి గాయాలు**



జనగామ, జూన్ 13 ప్రభాతవార్త :
ఆటోడ్రైవర్ నిర్లక్ష్యంగా నిండుప్రాణం బలైన సంఘటన బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి రహదారిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బండనాగారా నికి గ్రామానికిచెందిన పాము అండాలు(55) తన ఇద్దరు కుమార్తెలతో జనగామ జిల్లా శామీర్‌పేట గ్రామానికి మూడవ కుమార్తె కొలిపాక జ్యోతి ఇంటికి వెళ్లి తిరిగి ఇద్దరు కుమార్తెలతో బచ్చన్నపేట మండలకేంద్రంలోని బసిరెడ్డిపల్లి ఆటోస్టాండ్ వద్ద కొడ్వటూరు గ్రామానికి చెందిన చెట్టి సిద్దప్ప ఆటోలో బండనాగారం వస్తున్న క్రమంలో మండలకేంద్రం బసిరెడ్డిపల్లి రహదారిలో రాజన్నబండవద్ద ఆటో అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొనడంతో ఆటోలో ఉన్న పాము అండాలు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాదం చేసిన ఆటో డ్రైవర్ పరారీలో ఉన్నారు. సంఘటన స్థలానికి ఎస్ఐ నవీన్‌కుమార్ చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొండగట్టులో మున్నూరు కాపు సత్రం ఏర్పాటుకు సన్నాహాలు

మల్యాల, ప్రభాత వార్త:
రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కొండగట్టు అంజన్న దేవస్థానం దర్శించే మున్నూరు కాపు భక్తుల సౌకర్యార్థం సత్రం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ హరి అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన కొండగట్టు అంజన్న దర్శనం అనంతరం మాట్లాడుతూ.... ఆరే దశరథం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు 10గుంటల స్థలంలో సత్రం నిర్మాణ భూమి పూజ కార్యక్రమం వచ్చే సెప్టెంబర్ 4న ఉంటుందన్నారు. మున్నూరు కాపు అన్ని రంగాల ప్రజా ప్రతినిధులు పార్టీల కతీతంగా అలాగే ఉద్యోగులు, అధికారులు, వివిధ రంగాల్లోని వాణిజ్యవేత్తలు అందరూ సహకరించాలని కోరారు. భూమి పూజ రోజున తెలుగు రాష్ట్రాల్లోని వివిధ దేశాల్లో ఉన్న మున్నూరు కాపులు హాజరై కొండగట్టు అంజన్న స్వామి దయకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొండగట్టు ఆంజనేయ స్వామి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరే దశరథం, మున్నూరు కాపు యువజన అధ్యక్షులు బండారి విజయ్, కార్యదర్శి క్యాస రఘునందన్ రెడ్డి, నాయకులు వొడ్నాల జగన్, గోపాల్, జంగిలి నిఖిల్, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 30 పడకల ఆసుపత్రి నిర్మించాలని

**- ఆసుపత్రి నిర్మాణాన్ని అడ్డుకున్న ప్రతిపక్ష నాయకులు**



చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండల కేంద్రంలో పది పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా నిర్మాణం పనులు చేపట్టేందుకు గుత్తేదారు మంగళవారం పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యంగౌడ్, బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్, ఉపసర్పంచ్ సిర్రం తిరుపతి పనులను అడ్డుకున్నారు. నూతనంగా ఏర్పడ్డ రుద్రంగి, భీమారం మండలాల్లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణంకు ప్రభుత్వం మంజూరు ఇవ్వగా చందుర్తిలో 10 పడకల ఆసుపత్రి నిర్మించడం ఏమిటని నిలదీశారు. పనులను ప్రారంభించేందుకు సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ ఆసుపత్రి వద్దకు చేరుకోగా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోగా నిర్మాణపు పనులను నిలిపివేశారు. రెండు మాసాల నుండి పనులు ప్రారంభం కావడంతో అసలు పనులు ప్రారంభమవుతాయా... నిలిచిపోతాయా అనే సందిగ్ధం నెలకొంది. సీఐ కిరణ్ కుమార్ జోక్యం చేసుకొని పాత ఆసుపత్రి క్వార్టర్స్‌ను కూల్చి వేయించారు.

## చిన్నలింగాపూర్‌లో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

తంగళపల్లి, ప్రభాతవార్త :
తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకల సందర్భంగా తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో గ్రామస్థాయి మహిళా ఉద్యోగులను సర్పంచ్ అవినాష్‌రెడ్డి గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా ఉద్యోగులను సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**- సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు**



చందుర్తి, ప్రభాతవార్త :
విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బస్టాండ్ నుండి గూండ్లపల్లె వరకు ప్రధాన రహదారి వెంట నూతన ఎలక్ట్రిక్ పూర్లు, గూండ్లపల్లెలో ఉన్న లోవోల్టేజీ సమస్యను తీర్చడం కోసం నూతన విద్యుత్ లైన్ నిర్మాణం కొరకు భూమిపూజ చేశారు. దీని ద్వారా గూండ్లపల్లె వరకు స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయడంతో పాటు గూండ్లపల్లెలో ఉన్న గృహ వినియోగదారులకు లోవోల్టేజీ సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యుత్‌కు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సహకారంతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపిటిసి అబ్రహం, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, సెస్ ఏఈ రాకేష్‌రెడ్డి, నాయకులు పడిగెల శ్రీనివాస్, చంటి ప్రసాద్, పడిగెల కొండయ్య, అంజయ్య, మాదాడి కరుణాకర్‌రావు, నగరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ పాఠశాలలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలు

**- విద్యార్థులకు బుక్కులు, పెన్నులను పంపిణీ చేసిన ఎంపీపీ పడగల మానస**

తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు బుక్కులు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## భూకబ్జాకు యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి- రేవూరి



నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త
కబ్జా చేయడానికి ప్రయత్నం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సర్వే నెంబర్ 204లోని భూమిని పరిశీలించి ఆర్డీవో, ఎంఆర్వోలతో ఫోన్లో మాటాడి, ఏసీపీని కలిసి భూమిని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రమేష్ రజిని భారతి, కొంపెల్లి రాజు, రామాంజనేయులు, మల్యాల సాంబమూర్తి, గూడూరు సందీప్, సామల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిగా మేరుగు శివకోటి



నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త
నర్సంపేట, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిగా మేరుగు శివకోటియాదవ్‌ని నియమించినట్లు పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పత్రాన్ని అందజేశారు. జనసేన కేంద్ర కార్యాలయంలో తెలంగాణ ముఖ్య నేతలతో ఆత్మీయ సమవేశం నిర్వహించి, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ దిశగా నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పవన్‌కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు. 1300 మంది తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ బలిదానాలు వృధా కావద్దని, తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడమే జనసేనా లక్ష్యమన్నారు.

## దళితరత్న అవార్డు అందుకున్న గుంటి వీరప్రకాష్



నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణానికి చెందిన తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి వీరప్రకాష్‌ను 2023 డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని దళిత రత్న అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి హనుమకొండ ప్రిన్సిపాల్ ఆచార్య బర్న ఐలయ్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వీరప్రకాష్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి దళిత ఉద్యమాలలో తన వంతు పాత్రను పోషిస్తున్నానని దానిని గుర్తించి దళితరత్న అవార్డుకు ఎంపిక చేసిన కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు ఎంపికలో సహకరించిన తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డా.పసుల రామ్మూర్తికి, మహిళా సంఘం అధ్యక్షురాలు బందెల యాదలక్ష్మికి వరంగల్ జిల్లా కమిటీ నర్సంపేట మండల కమిటీ, నర్సంపేట పట్టణ కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

**-ములుగు, జయశంకర్ భూపాలపల్లి ఏటిడిఓ దేశీరామ్ నాయక్**

**-పాఠశాలల్లో నూతన ప్రవేశాలు, బడి బాట కార్యక్రమాలపై సూచన**



మహదేవపూర్(కాటారం), జూన్ 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఏటిడిఓ దేశీరామ్ నాయక్ మహదేవపూర్‌లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, గిరిజన బాలుర వసతి గృహంను సందర్శించి నూతన ప్రవేశాలు, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వాహణ గుర్చి సూచనలందించారు. అదేవిధంగా మేడిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల(బాలికలు) సందర్శించి నూతన ప్రవేశాలు, పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల నిర్వాహణపై సూచనలందజేశారు. పిఓ ఆదేశాల మేరకు ఈనెల 22వరకు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో కార్యక్రమాల నిర్వాహణ గుర్చి సూచనలు చేశారు. అలాగే జూన్ 17న గిరిజనోత్సవం నిర్వహించే క్రమంలో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి, కొమురం భీం జయంతి, భోగ్ బండార్, కొత్త గ్రామ పంచాయతీలలో పండగ వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించే విధంగా ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశించారు. పిఎంహెచ్ భూపాలపల్లిలో మహిళా సంక్షేమ దినోత్సవంను నిర్వహించి ములుగు, జయశంకర్ భూపాలపల్లి జీసిడిఓ పెనుక సుగుణను సత్కరించినట్లు తెలిపారు. వారి వెంట ఆయా ఆశ్రమ పాఠశాలలు, గిరిజన వసతి గృహల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.



## కాళేశ్వరంలో మహిళలచే లలిత సహస్రనామ పారాయణం

మహదేవపూర్(కాటారం), జూన్ 13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మహిళలు లలిత సహస్రనామ పారాయణంను నిర్వహించారు. శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంకు అనుబంధ ఆలయమైన శ్రీ పార్వతి దేవి అమ్మవారి ఆలయంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మహిళలచే లలిత సహస్రనామ పారాయణంను నిర్వహించినట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, ఆడప సమ్మయ్య, గ్రామస్థులు, భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోరం లేక మండల సభ వాయిదా..

చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త



చిట్యాల మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ, దశాబ్ది వేడుకల కారణంగా సభ్యులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదు, దీంతో ఎంపిపి దావు వినోద కోరం లేని కారణంగా మండల సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి సమావేశ తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు. సమావేశానికి జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపిడిఓ రామయ్య, నాయబ్ తాసీల్దార్ శివతేజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏఎమ్మార్ ఉచిత బస్సును ప్రారంభించిన ఎంపిపి

**-విద్యార్థినీలు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు**



మల్హర్‌రావు, జూన్ 13, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీల ప్రయాణ సౌకర్యార్థం తాడిచర్ల ఓసిపి బొగ్గు నిక్షేపాలు వెలికి తీస్తున్న ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత బస్సును మంగళవారం ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, కళశాల ప్రిన్సిపాల్ దేవరాజ్, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, ఏఎమ్మార్ సిబ్బందితో కలిసి మంగళవారం ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏఎమ్మార్ కంపెనీ యాజమాన్యం విద్యార్థినీల సౌకర్యార్థం ఉచిత బస్సు సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. కాగా ఈసంవత్సరం కళశాల పునఃప్రారంభం కావడంతో ఏఎమ్మార్ యాజమాన్యం ఉచిత బస్సు సేవలను యాధవిధిగా అందించనున్నట్లు ఆసంస్థ అధికారులు తెలిపారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ఏఎమ్మార్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల సర్పంచ్‌లు సుంకరి సత్యనారా యణ, గోనె పద్మ-శ్రీనివాస రావు, ఇనగంటి విజయ-నాగేశ్వరరావు, పులిగంటి మమత-నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్ రావు, బూడిద మల్లేష్, గుమ్మడి రవి, సిద్దుల ఓదేలు, విద్యార్థినీలు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సియస్ఆర్ సూపర్‌వైజర్‌లు నారమల్ల నరేష్, నవీన్ పాల్గొన్నారు.

## ఇసుక దందాను అరికట్టడంలో అధికారులు విఫలం

**-కాంగ్రెస్ జిల్లా నాయకుడు మధువంశీ కృష్ణ**



చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుందని, అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టడంలో మండల అధికారులు పూర్తిగా విఫలం చెందారని కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకుడు ముకిరాల మధువంశీ కృష్ణ ఆరోపించారు. ఈమేరకు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్యాల మండలంలోని నవాబుపేట, కాల్వపల్లి, గిద్ద ముత్తారం, వెంచరామి, చలివాగు, మానేరు వాగుల నుండి నిత్యం అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుందని అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారాన్ని అధికార పార్టీ నాయకులు ఆసరాగా చేసుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ఇసుక క్వారీల ఏర్పాటులో నిబంధనలు కాంట్రాక్టర్‌లు గాలికొదిలి అక్రమ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. నిబంధనలను అతిక్రమించి, సమయపాలనా లేకుండా, ఓవర్‌లోడ్‌తో లారీలలో అక్రమ ఇసుక వ్యాపారం చేస్తూ కాంట్రాక్టర్‌లు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇచ్చిన రూట్ మ్యాప్‌ను మరిచి మండలకేంద్రం నుండి భారీ లోడ్‌లతో వాహనాలు వెళ్లడం వల్ల రోడ్డు పాడవుతున్నాయని తెలిపారు. అక్రమ ఇసుక వ్యాపారంపై సాక్షాలతో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులకు త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఎంపిటీసీ దెబ్బట అనిల్, టౌన్ ప్రసిడెంట్ బుర్ర లక్ష్మణ్ గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు అహ్మద్ పాషా, నవాబుపేట గ్రామశాఖ అధ్యక్షుడు వలబోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**-సునీల్‌రెడ్డి నియామకం పట్ల బిజేపి శ్రేణుల హర్షం**

కాటారం, జూన్ 13, ప్రభాతవార్త



బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చంద్రుపట్ల సునీల్ రెడ్డిని బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నియమించడం పట్ల బిజేపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసినట్లు బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి మంగళ వారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సునీల్ రెడ్డి నియమితులైన సందర్భంగా బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా సునీల్ రెడ్డి విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డితో పాటు మండల ఇంచార్జ్ బండం వసంతరెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, చింతకాని ఎంపిటీసీ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు గోనె రాజిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, ఎస్సీ మోర్చా కార్యదర్శి సకినారం శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, తోడే శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పర్తిరెడ్డి హన్మయ్య, నాయకులు పూసాల రాజేంద్రప్రసాద్, జిల్లెల శ్రీశైలం, బొంతల రవి, జాడీ లక్ష్మణ్, మంత్రి సునీల్, బొడ్డు శివ, బొగ్గుల నాగరాజు, నడిగోటి శ్రీవాణి, తోగరి సౌజన్య హర్షం వ్యక్తం చేశారు.

## బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సునీల్‌రెడ్డి

**-హర్షం వ్యక్తం చేస్తున్న బిజేపి శ్రేణులు**



మల్హర్‌రావు, జూన్ 13, ప్రభాతవార్త

బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చంద్రుపట్ల సునీల్ రెడ్డిని బిజేపి స్టేట్ చీఫ్ బండి సంజయ్ మంగళవారం నియమించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి, కేంద్ర కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుగ్యాల ప్రదీప్ రావు, ప్రేమేందర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ రావుల రామ్‌నాథ్, జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కన్నం యుగేంధర్‌కు సునీల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈబాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేర్చి మంథనిలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. కాగా రాష్ట్ర కార్యవర్గంలో సునీల్ రెడ్డి నియామకం పట్ల బిజేపి మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, రాగం సతీష్, సబావత్ నాగరాజు నాయక్, నవీన్ నాయక్, నూకల మహేందర్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

## : దాస్యం వినయ్ భాస్కర్





ప్రభాతవార్త-హన్మకొండ:
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అంబేద్కర్ భవన్లో నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అమలవుతున్న, శాశ్వతంగా గుర్తిండి పోయే పథకాలు తెలంగాణ ఆచరిస్తుంటే దేశం అనుకరిస్తుందన్న మాట వాస్తవమని అన్నారు. అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు పదులు దాటిన అవ్వల వరకు అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. మనసున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం పత్యేకంగా వీ-హబ్, మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించి దేశంలోనే విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా పది లక్షలకు పైగా ఆడబిడ్డల పెండ్లిళ్లు చేసిన మేనమామ సీఎం కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ కిట్ 13,90,636 మంది లబ్ధిదారులకు పంపిణీ, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు 6.84 లక్షల మంది గర్భిణీ స్త్రీలకు లబ్ధి చేకూరిందని అన్నారు. అమ్మఒడి పథకం ద్వారా 18,46,635 మందికి లబ్ధి. అన్ని రంగాల్లో మహిళాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత మన కేసీఆర్‌కి దక్కుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు పోషకాలతో కూడిన భోజనం, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలకు పారితోషికాల పెంపు అని అన్నారు. మహిళా భద్రతకు చర్యలు షీ టీమ్స్, భరోసా, సఖీ కేంద్రాలు ఇలా ఎన్నో పథకాలను మహిళల కోసం ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది అని అన్నారు. పలు విభాగాలలో ప్రతిభ కనబరిచిన అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఐసిడిఎస్ పిడి మధురిమ, మైనారిటీ ఈడీ శ్రీనివాస్, మెప్మా పీడీ భద్రునాయక్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## దత్తత తీసుకున్న గ్రామాలలోని పనులను పూర్తి చేయాలి

ప్రభాతవార్త -హన్మకొండ:
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హన్మకొండ, కార్పోరేట్ కార్యాలయంలో మంగళవారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అన్నమనేని గోపాల్ రావు, డైరెక్టర్లు శ్రీ బి.వెంకటేశ్వర్లు, శ్రీ పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్ రెడ్డి, వి.తిరుపతి రెడ్డి గార్లు జనగాం, హన్మకొండ, భూపాలపల్లి జిల్లాల ఎస్ఈలతో, డీఈలతో, ఎస్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సియండి శ్రీ అన్నమనేని గోపాల్ రావు మాట్లాడుతూ దత్తత తీసుకున్న గ్రామాలలోని పనులను పూర్తి చేయ్యాలని అన్నారు. 33/11 కెవి బ్రేక్ డౌన్స్, అంతరాయాలు, ట్రిప్పింగ్స్ తగ్గించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వైఫల్యాలను తగ్గించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ల రోలింగ్ స్టాక్ పెంచుకోవాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ల రిపేర్లు పెంచాలన్నారు. రెవెన్యూ కలెక్షన్లు 100 శాతం తీసుకురావాలన్నారు. రాని బకాయిల వసూళ్ళు పెంచాలన్నారు. విధిగా లైన్ల పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సబ్ స్టేషన్ల నిర్వహణ చేపట్టాలన్నారు. ఉద్యోగులు హెడ్ క్వార్టర్స్ ఉండి విధులు నిర్వర్తించాలన్నారు. వ్యవసాయ సర్వీసులు మంజూరు వేగవంతం చేయ్యాలన్నారు. టీఎస్ఐపాస్, దోభీఘాట్, నాయిబ్రహ్మణ, లాండ్రీ షాపుల సర్వీసులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. వినియోగదారుల నుండి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకొని వారికి మెరుగైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిజయంలు అశోక్ కుమార్, సదర్లాల్, మోహన్ రావు, కిషన్, రాజు చౌహన్, జియంలు, ఎస్ఈ హన్మకొండ, ఎస్ఈ జనగాం, ఎస్ఈ భూపాలపల్లి, డిఈలు, ఎస్ఏఓలు, డిఈ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు, మనబడి పాఠశాలల సందర్శన

పర్వతగిరి, జూన్ 13, ప్రభాతవార్తన
గోపనపల్లి ఉన్నత పాఠశాల, కొంకపాక ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను మండల నోడల్ ఆఫీసర్ గయపు లింగారెడ్డి పర్యవేక్షించారు. గోపనపల్లి పాఠశాల ఐఎఫ్‌పి ప్యానెల్స్ ఈ రోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధి కారి లింగారెడ్డి మాట్లాడుతూ ఐఎఫ్‌పి ప్యా నెల్స్ ద్వారా విద్యాభోదన సులభతరం అవు తుందని అన్నారు. మనవూరి మనబడి స్కీమ్ ద్వా రా పాఠశాలలు పటిష్టిం అవుతున్నాయని అన్నారు.

## కేజిబివి స్పెషల్ ఆఫీసర్‌గా నాజియాసల్మా

పర్వతగిరి, జూన్ 13, ప్రభాతవార్త



కేజీబివి స్పెషల్ ఆఫీసర్‌గా నాజియసల్మా నియమితులయ్యారు. మొన్న జరిగిన బదిలిలలో సిద్దిపేట జిల్లా నుండి పర్వతగిరికి వచ్చారు. స్పెషల్ ఆఫీసర్‌తో పాటు తెలుగు, బయోసైన్స్, హింది, మ్యాథ్స్ సిఆర్‌టిలు కూడా కొత్తగా జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా నాజియాసల్మా మాట్లాడుతూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి వరంగల్ జిల్లాలోనే పర్వతగిరి కేజీబివికి మంచి పేరు తీసుకురావడానికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు.

## చోద్యం చూస్తున్న అసమర్థ మంత్రులు, ఎమ్మెల్యేలు



### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రభాతవార్త-హన్మకొండ
భవిష్యత్ తరాలకు అందాల్సిన వనరులను జిల్లా నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుపోతుంటే అసమర్థ మంత్రులు, ఎమ్మెల్యేలు చోద్యం చూస్తున్నారని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి ముసుగులో రేసీఆర్ ఎవరికీ అనుమానం రాకుండా పనులు చక్కదిద్దుకోవడం మరియు బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను నిరసిస్తూ మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాత సెంట్రల్ జైలు స్థలం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లాకు కొత్తగా తీసుకువచ్చేది పోను ఉన్న సంస్థలు జిల్లా నుండి తరలి పోతున్నాయని అన్నారు. టీఆర్ఎస్ సర్కార్ తీసుకుంటున్న కీలక నిర్ణయాలతో పలు చారిత్రాత్మక కట్టడాలు కనుమరుగు అవుతున్నాయి. తెలంగాణలో 135 ఏళ్ల నిజాం కాలం నాటి వరంగల్ సెంట్రల్ జైలు, మల్టీ సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిని నిర్మించేందుకు అధికారులు జైలు నిర్మాణాలను కూల్చివేయడం చరిత్రగా నిలిచిందని అన్నారు. ఇప్పటికే హుస్సేన్‌సాగర్ పక్కనే ఉన్న పురాతన కాలం నాటి సచివాలయ భవనం నేలమట్టం అయ్యిందని అన్నారు. తాజాగా 135 ఏళ్ల చరిత్ర కలిగిన వరంగల్ సెంరటల్ జైలు కథ కూడా ముగిసిందని అన్నారు.. మామునూరు 4వ బెటాలియన్ ప్రాంతంలోని వంద ఎకరాల్లో పూర్వపు సెంట్రల్ జైలుకు తలమానికంగా అన్ని హంగులతో నిర్మాణం చేపడుతామని ప్రకటించారు. ఇందుకోసం 4వ బెటాలియన్‌లో వంద ఎకరాల స్థలాన్ని కేటాయించారు. నిర్మాణం కోసం రూ.254 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులను మాత్రమే ప్రభుత్వం జారీ చేసింది. ఇందులో ఒక్కపైసా కూడా ఇప్పటివరకు ఇవ్వలేదు. దీంతో జైలు నిర్మాణం పనులు ప్రారంభం కాలేదని అన్నారు. సెంట్రల్ జైలు స్థలాన్ని సైతం వదలకుండా కుదవ పెట్టిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ అయూబ్, డాక్టర్ పులి అనిల్ కుమార్, బంక సరళ, డాక్టర్ పి రామకృష్ణ, కూర వెంకట్, చిప్ప వెంకటేశ్వర్లు, సతీష్, రవీందర్, అంకుష్, రాజు, సత్యనారాయణ, సమద్, సంపత్ సంగీత, రమేష్, నాగరాజు, మనోహర్, జాఫర్, దయాకర్, రవి, మురళీ, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే అందించాలి

ప్రభాతవార్త-హన్మకొండ



ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే 70 శాతం సబ్సీడీ కింద అందించాలని కల్తీ క్రిమిసంహారక మందులను అరికట్టాలని ఈ సీజన్ నుండే పంటల భీమా పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిల భారత రైతు కూలీ సంఘం, సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి వినతిపత్రం అందించారు. వ్యవసాయ పంటల దిగుబడిలో విత్తనాలదే ప్రదాన పాత్ర అని జిల్లాలో రోజు రోజుకు కల్తీ విత్తనాల వ్యాపారం పెరిగింది దదీనిని వెంటనే అరికిట్టాలని వారు ప్రభుత్వమును డిమాండ్ చేశారు. ఏవోకు వినతి పత్రం ఇచ్చిన వారిలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, న్యూడెమాక్రసీ వరంగల్ నగర కార్యదర్శి ఆరెల్లి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, ఇనుముల కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు గంద్రాతి హరిబాబు, జన్నారపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం

**నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త**

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్, ఐకెపి, మెప్మా అండ్ హెల్త్ వారి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ నందు మహిళా సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో స్త్రీ ఆర్థిక, రాజకీయ సామాజిక స్వాలంభన కొరకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు ఆ స్థాయిలో అవకాశాలు అధికారాలను అన్ని రంగాల్లో అందుకోవాలని అనేక రంగాల్లో మహిళలు సాధికారతను సాధించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. మహిళా సాధికారత అనేది విభిన్న అంశాల కలబోత ప్రతి మహిళ తన స్వేచ్ఛయుత జీవన విధానంలో కుటుంబ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత నివ్వడంతో పాటు సమాజంలో విద్యా, ఉద్యోగ, సాంకేతిక, పరిశోధన, వైద్య, కళ, సాహిత్యం, క్రీడలు, రాజకీయాలు, వ్యాపారం లాంటి అనేక రంగాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ రానిస్తున్నారని అన్నారు. పురుషులతో పోలిస్తే



అనేక సంక్లిష్ట సందర్భాల్లో సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడంలో మహిళలు దిట్ట. సంక్షేమ పథకాల్లో తెలంగాణ ఆడబిడ్డకు అందలం అని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ లాంటి అద్భుతమైన పథకాలతో ఆడపిల్లకు ఆత్మగౌరవానిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య లక్ష్మి, కేసీఆర్ న్యూట్రిషన్‌కిట్, మహిళా రక్షణ కొరకు షీ-టీమ్స్ దేశానికే ఆదర్శమని అన్నారు. భరోసా కేంద్రాలుగా సఖి సెంటర్స్. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల్లోనూ మహిళాలకు ప్రాధ్యాన్యత, మహిళా సమైక్య సంఘాలకు బ్యాంకు రుణాలు. మహిళా రైతు ఉత్పత్తి సంఘాలకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు మరియు పనిముట్లు అందజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ విధంగా అనేక సంక్షేమ పథకాలను మహిళా కేంద్రంగా వారికి గౌరవంతో పాటు ప్రాధాన్యతనిస్తూ అవలంభిస్తున్న పథకాల ద్వారా వారెంతో పురోగతిని సాధించాలని ఈ సందర్భంగా ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు శాఖల్లో విధి నిర్వాహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉద్యోగులను సన్మానించి అభినందించిన ఎమ్మెల్యే. అదేవిధంగా కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మహిళా క్రీడోత్సవాల్లో గెలుపొందిన పట్టణానికి చెందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వాడెకర్, స్థానిక ఆర్డీవో శ్రీనివాస్, జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, ఏసిపి సంపత్‌రావు, ఎంపిపి మోతె కళావతి, స్థానిక కౌన్సిలర్లు బానాల ఇందిరా, రాయిడి కీర్తిరెడ్డి, గంప సునిత, దార్ల రమాదేవి, శ్రీదేవి, ఐసిడిఎస్ సిడిపివో రాధిక, పలు మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఏపిఎంలతో పాటు అంగన్‌వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యమకారునికి పదిలక్షల ఆర్థిక సహాయం చేయాలి

**నల్లబెల్లి, జూన్ 13, ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం ఉద్యమించిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉద్యమకారునికి పది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు ప్రభుత్వ కొలువులు కల్పించాలని తెలంగాణ ఉద్యమ ఆకలి కేకల ఘోరం మండల కన్వీనర్ బొట్ల పవన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని డిప్యూటి తహసీల్దార్ రాజేష్ కన్నాకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. అనంతరం పవన్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి సర్టిఫికేట్లు జారి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో ఆయా గ్రామాల్లోని ఉద్యమకారులను గుర్తించి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల పిల్లలకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడంతో పాటు స్వాతంత్ర్య సమరయోదుల్లాగా తెలంగాణ సమరయోదులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రతి నెల 20వేల రూపాయల పెన్షన్ అందజేయాలన్నారు. ప్రత్యేక రాష్ట్రం కొరకు ప్రాణాలు తృణ ప్యాయంగా అర్పించిన మహనీయుల కుటుంబాల్లో 500 కుటుంబాలకు మాత్రమే పది లక్షల రూపాయల సహాయంతో పాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వడం జరిగిందని అదే తరహాలో మిగతా 700ల మంది అమరుల కుటుంబాలకు పది లక్షల రూపాయల సహాయం చేయడంతో పాటు ఇంటికో ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. పై సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించక పోయినట్లయితే భవిష్యత్ కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉండబడిన తెలంగాణ ఉద్యమకారులను రాజకీయాలకు అతీతంగా ఏకం చేసి సమస్యల పరిష్కార సాధన కోసం ప్రభుత్వం ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరికి కోర్నెల్, మాలోతు నాంకు, మామిండ్ల పెద్ద ఐలయ్య, వేముల రాజు, మామిండ్ల చిన్న ఐలయ్య, ఎన్నమల్ల నర్సయ్య, కుమారస్వామి, సమ్మయ్య, రవి, సత్యం, లక్ష్మయ్య, నల్లబెల్లి మేఘం తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్ రూం ఇండ్ల సాధనకై బస్సుయాత్రను జయప్రదం చేయండి



**నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త**


జూన్ 18 నుండి 27 వరకు జరిగే ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సాధనకై జరిగే బస్సుయాత్రను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్‌నాయక్ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట పట్టణంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికి ఇంటి స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికి తక్షణమే కేటాయించలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో 18 నుండి 27 వరకు రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రతను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చింతమల్ల రంగయ్య, జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, వృత్తి సంఘాల జిల్లా నాయకులు మంజాల సాయిలు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు హన్మకొండ ఆనందం, మహిళా సంఘాల జిల్లా నాయకురాలు వజ్జంతి విజయ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేయాలి

**దుగ్గొండి, జూన్ 13, ప్రభాతవార్త**



గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా కృషి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం భారత్ జూడో యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాధవరెడ్డికి మహిళలు మంగళహారతులతో కోలాటాలతో స్వాగతం పలికారు. రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త అహర్నిషలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెవరేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, గిన్నె స్వామి, బోనగాని ఆగయ్య, సౌడారపు బాలయ్య, కిరణ్‌రెడ్డి, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## పేదల గుడిసెలపై పోలీసుల ధమనకాండ నశించాలి

### -సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య



**నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పేదల గుడిసెలపై పోలీసుల దమనకాండ నశించాలని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గత రెండు నెలలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారిపై తెల్లవారుజామున 200 మంది పోలీసులు జెబిలతో గుడిసెలను తీసివేసి పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి మహిళలను, చంటిపిల్లలను అడి చూడకుండా లాఠీచార్జి చేసి గాయపరిచి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. నిలువ నీడ లేక అనేక ఏళ్లుగా కిరాయి ఇళ్లల్లో నివిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉంది. ఈ కిరాయి ఇండ్లు ఉన్నటువంటి పేదలు మహబూబాబాద్ పట్టణంలో 255 సర్వే నెంబర్లు సుమారు 70 ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలు జానెడు జాగ కోసం రెండు నెలలుగా మహబూబాబాద్ పట్టణంలో ప్రబుత్వ భూమిని గుర్తించి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు. 58, 59 జీవో ప్రకారం ఇంటి స్థలాలు లేని పేదలకు ఇండ్లు స్థలాలు ఇస్తామని చెప్పి పేదల గుడిసెలు వేసుకున్న వారిపై దాడులు చేయడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మహబూబాబాద్ రెవిన్యూ అధికారులు పేదల పక్షనా భూకబ్జా దార్ల పక్షానా తెల్చుకోవాలని పట్టణంలో సర్వే నెంబర్ 255 పేదలు వేసుకున్నటువంటి గుడిసెలకు పట్టాలివ్వాలని అరెస్టు చేసినటువంటి పేదలను ప్రజా సంఘాల నాయకులను విడుల చేయాలని దాడిని సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## విద్యాదినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**చెన్నారావుపేట, జూన్ 13, ప్రభాతవార్త**



ఈ నెల 20న చేపట్టే విద్యా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంఇవో రత్నమాల అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20న విద్యా దినోత్సవ వేడుకలు చేపట్టనున్నారు. ఈ మేరకు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాల ఈ వేడుకలకు సిద్ధం కావాలన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు తమవంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. అలాగే విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థుల హాజరు సంఖ్య పెరిగేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. సమయ పాలన పాటిస్తూ పాఠశాలను సమర్ధవంతగా నిర్వహించాలన్నారు. కాగా నూతన నోడల్ అధికారిగా నియమితులైన శ్రీరామోజు మోహన్‌రావును ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల బాద్యులు, ఉపాధ్యాయులు ఆంగోతు భద్రయ్య, పూజారి సురేందర్, గుండేటి మహేందర్, నరహరి ఇంద్రయ్య, తగరం యాకయ్య, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# ఆప్తోమెట్రిస్ట్ సురేశ్‌ను సన్మానించిన కలాం ఫౌండేషన్ సభ్యులు

- సురేశ్ స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి
- కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి
- డాక్టరేట్ అవార్డు రావడం అభినందనీయం
- వెంకటాపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.కె.తాజోద్దీన్
- లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి



**వెంకటాపూర్, జూన్ 13, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయికి ఎదిగి, ఎంతో ఉన్నతమైన గౌరవ డాక్టరేట్ తో పాటు మరో రెండు అవార్డులు తీసుకున్న ఆప్తోమెట్రిస్ట్ బీరెల్లి సురేశ్ అభినందనీయుడని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఎస్.ఐ ఎస్.కె తాజోద్దీన్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఆప్తోమెట్రిస్ట్ బీరెల్లి సురేశ్ జాతీయ స్థాయిలో గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ ఇంటర్నేషనల్ చారిటబుల్ సంస్థ ఫౌండేషన్ డాక్టరేట్ ఇచ్చి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా సత్కరించారు. కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం పర్యవేక్షణలో జరిగిన సన్మాన కార్యక్రమానికి వెంకటాపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.కె తాజోద్దీన్, గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజోద్దీన్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం కలలు కనండి వాటిని సాకారం చేసుకోండని అనేవాడని పేర్కొన్నారు. ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి ప్రజలకు సేవలందించడం హర్షణీయమని తెలిపారు. విద్యార్థులు కష్టపడి, గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సర్పంచ్ గట్టు కుమార స్వామి మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, లక్ష్మీదేవిపేట గ్రామం నుండి సివిల్ సర్వీసు లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆయన అన్నారు. నిరుపేద విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇదే వేదికపై సురేష్‌తో పాటు ఆయన తల్లి బీరెల్లి లక్ష్మిని, ఎస్సై తాజోద్దీన్ లను కలాం ఫౌండేషన్ అధ్యక్షులు సర్వర్ అహ్మద్, సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బండి సురేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ రాందేవ్‌లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాత్విక చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు బీరెల్లి రమేష్, నర్సింగాపూర్ పాఠశాల ప్రధానోధ్యాయులు సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు



**ఖానాపురం, జూన్ 13, ప్రభాతవార్త** ఖరీఫ్ కాలానికి సంబంచి రైతులకు అందుబాటులో నాలుగు సెంటర్లు ఖానాపురం, బుదరవుపేట, ధర్మరావుపేట అశోక్‌నగర్ గ్రామాల్లో ఎరువుల బస్తాలు అందుబాటులో ఉంచినట్లు జిల్లా చైర్మన్ గుగులోతు రామస్వామినయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ మాట్లాడుతూ ముందస్తుగా రైతులకు ఎరువులు దిగుమతులు చేసినట్లు అవసరమైన రైతులు నిల్వ చేసుకోవాలని తెలిపారు. పరిశీలించిన వారిలో సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, సొసైటి సిఈవో ఎల్లబోయిన అంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ మేరుగు రాజు, సిబ్బంది వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**మహబూబాబాద్, జూన్13, ప్రభాతవార్త** జిల్లాలో నేటి నుండి 22వ తేదీ వరకు నాలుగు సెంటర్‌లలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించ నున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాకేంద్రంలో ఫాతిమాహైస్కూల్, జెడ్పిహెచ్ఎస్ గ్లర్స్, టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల, తొర్రూరు జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల యందు నాలుగు సెంటర్‌లలో 1222మంది విద్యార్థులు జిల్లాలో హాజరవుతున్నారని, ఉదయం 9.30గంటల నుండి 12.50గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. హాల్‌టికెట్స్‌ను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా పరీక్షల సహాయ అధికారి శ్రీరాములు సెల్‌నెం:9849761012ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి చెన్నయ్య, డాక్టర్ అంబరీష, పోస్టల్ డిపార్ట్‌మెంట్ కోట సుధాకర్, మున్సిపాలిటి నుండి శ్రీహరి, పుల్లారావు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలు ధ్వంసం

**మొగుళ్లపల్లి, జూన్ 13, ప్రభాతవార్త**

వ్యవసాయ క్షేత్రాల వద్ద నిర్లక్ష్యంగా వరి గడ్డికి నిప్పు పెట్టి, చుట్టు ప్రక్కల రైతుల వ్యవసాయ పరికరాలు నష్టానికి గురయ్యే విధంగా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జే.శ్రీధర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇస్సిపేట, పోతుగల్ గ్రామాలకు చెందిన ఎట్టాపు రాజు, కాశినేని అరుణలు తమ వ్యవసాయ క్షేత్రాల వద్ద వరి గడ్డికి నిప్పు పెట్టడంతో చుట్టూ పక్కల రైతులైన ఎట్టాపూ భూమరావు, గాజుల మొగిలిలకు చెందిన వ్యవసాయ మోటార్స్, పైపులు, కరెంట్ వైర్లు కాలిపోవడం జరిగింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల వద్ద ఇతర రైతులకు నష్టం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి చేయూత

**చెన్నారావుపేట, జూన్ 13, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన పరకాల రాజు అనే యువ రైతు ఇటీవలే వడదెబ్బ తగిలి మృతిచెందారు. ఈ మేరకు అతని యొక్క పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులంతా రాజు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తనవంతు సహాయంగా వారి కుటుంబానికి రూపాయలు 8వేలు అందించారు. విజేందర్, అనిల్‌కుమార్, శ్యామ్, రాజు, కోటి, మహేందర్, బిక్షపతి, అన్వనర్, అంకూస్, రజాక్, మల్లయ్య తదితరులు ఉన్నారు.



# ములుగు వార్త

## జగదీశన్న మృతి పార్టీకి తీరని లోటు

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణా రెడ్డి**



**వెంకటాపూర్, జూన్ 13, ప్రభాతవార్త :** ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్‌నగర్ గ్రామంలో సర్పంచ్ రమ రమేష్ ఆధ్వర్యంలో జగదీశన్న మృతికి నివాళిగా కొవ్వత్తి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటం వద్ద కొవ్వత్తులతో ప్రతి ఒక్కరు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి ములుగు జిల్లా అభివృద్ధికి పాటుపడ్డాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ సాద యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీకుర్తి మధు యాదవ్, సాదం గట్టయ్య, రాజ్ కుమార్, కర్ణాకర్, ఉప సర్పంచ్ శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వినోద్, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**నల్లబెల్లి, జూన్ 13, ప్రభాతవార్త**

మండలంలోని అరువయ్యపల్లి గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్ తల్లి పులి అనసూయ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ బూర కృష్ణ, యూత్ గ్రామ అధ్యక్షుడు గడ్డమీది శ్రీధర్, గౌడ కుల మాజీ అధ్యక్షుడు గడ్డమీది భాస్కర్, బూర రాజు, రాములు పరామర్శించడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

# మహిళ భావి తరానికి స్ఫూర్తి

### మహిళల రక్షణకు ప్రత్యేంగా షీ టీమ్ ఏర్పాటు
### స్వశక్తి మహిళా సంఘాలకు చెక్కు పంపిణీ
### తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవంలో జిల్లా అధనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఏటూర్‌నాగారం,జూన్ 13, ప్రభాతవార్త:** మహిళ అనేది భావి తరానికి స్ఫూర్తి అని, ఆరోగ్యం భాగా ఉంటేనే గమ్యం చేరగలమని, మహిళల సంక్షేమం పై అమలవుతున్న పథకాలు చాలా బాగున్నాయని,జిల్లా అధనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఏటూర్‌నాగారం మండలంలోని శ్రీనివాస భాను హాస్పిటల్ , బస్టాండ్ వద్ద గల శ్రీనివాస కళ్యాణ మండపములో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్సవాల్లో భాగంగా జిల్లా అధనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏఎస్పీ , ప్రజా ప్రతినిధులు, అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మహిళలకు జీవిత కాలంలో ప్రతి దశలో ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. ఆరోగ్య లక్ష్మీ పథకం అమలులో దేశానికి ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతో పాటు పుట్టిన పిల్లలు ఎదుగదలకు బాలామృతం ప్లస్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని అన్నారు. కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకం ద్వారా ఆడపిల్లల పెళ్లిలకు సహాయం అందిస్తుందని, గర్భిణీ స్త్రీలకు రక్త హీనత లేకుండా న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. 2 వేల విలువ చేసే న్యూట్రిషన్ కిట్లను ప్రతి గర్భిణీ స్త్రీకి రెండు సార్లు అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పిల్లలకు బాలామృతం అందిస్తుందన్నారు. కేసీఆర్ కిట్ పథకం అమలుతో ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. పేద మహిళలకు మగ పిల్లవాడు పుడితే రూ. 12వేలు, ఆడపిల్ల జన్మిస్తే రూ. 13వేలు అందించడంతో పాటు 16 వస్తువులతో కూడిన కిట్‌ను అందించడం జరుగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకం ద్వారా రూ. 1 లక్షా 116 సహాయం అందిస్తుందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం అర్హులకు పారదర్శంగా అందిస్తుందన్నారు. ఏఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ఆడపిల్లల భద్రత కోసం షీ టీమ్ బృందాలను ఏర్పాటు చేసి ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ద్వారా నిరంతర నిఘా పెట్టిందన్నారు. కో ఆప్షన్ సభ్యరాలు వలియాబీ సలీం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను బేరీజు చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అంగన్‌వాడీ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఉండేవి కాదన్నారు. దేశంలోనే అంగన్‌వాడీ కార్యకర్తలకు అత్యధిక జీతాలు చెల్లిస్తున్న రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు. అనంతరం స్వశక్తి మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన మహిళా అధికారులకు, ఉద్యోగినులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అవతరణ దశాబ్ది మహిళా సంక్షేమదినోత్సవ ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సంక్షేమ పథకాలపై వీడియో ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను వారు పరిశీలించారు. ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బస్టాండ్ వద్ద ఐటిడిఏ పిఓ అంకిత్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు అంతటి విజయ, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్‌డివో నాగ పద్మజ, డిడబ్ల్యుఓ ప్రేమలత, ఎ స్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎల్డియం రాజ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి , ఎంపీడిఓలు, ఎంపీఓలు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆర్‌డిఐకె పి నుండి మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఐసిపిఎస్, చైల్డ్ లైన్, సఖి సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

### మహిళా దినోత్సవ వేడుకల్లో మం త్రి సత్యవతి





**కేసముద్రం, జూన్ 13, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందని, మహిళల అభివృద్ధి కొరకు దేశంలో ఎక్కడ లేని విధంగా ఇప్పటి వరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర మహిళా శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపి కవిత, కలెక్టర్ శశాంకలతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, ప్రజాప్రతినిధులు వీరికి ఘనంగా స్వాగతం పలికారు. బోనాలు, బతుకమ్మలు, కోలాటాలతో ఊరేగింపు నిర్వహించారు. మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు బతుకమ్మలను చేత బట్టుకొని ర్యాలీలో ముందుకు సాగారు. మహిళలతో కలిసి నృత్యాలు చేసి సందడి చేసారు. అనంతరం మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సమాజంలో గౌరవం కల్పించిన మహానుభావుడిగా సిఎం కేసిఆర్ నిలుస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్లు, వడ్డీలేని రుణాల వంటి అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఆరోగ్యం పరిరక్షణ కొరకు ఆరోగ్య మహిళ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఒకప్పుడు మంచినీళ్ల కోసం మహిళలు మైళ్లకొద్ది దూరం బిందెలు నెత్తిన పెట్టుకొని వెళ్లిన దుస్థితి నుండి బయట పడేసి నేడు వంటింట్లోకే నీళ్లు వచ్చే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. మహిళా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణాలో త్వరలో గృహలక్ష్మీ పేరుతో ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షల ఆర్థికసాయం కూడా అందివ్వనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం మహిళలకు అనేక రకాలుగా అండగా నిలుస్తున్నదన్నారు. బీడీ కార్మికులుగా ఉన్న మహిళలకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం మా త్రమే అన్నారు. ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలకు గతంలో ఎన్నడు లేని విధంగా వేతనాలు పెంచి సిఎం కెసిఆర్ తన మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. ఇలాంటి సిఎంకు మహిళలంతా అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు మంజూరైన రుణాల చెక్కులను పంపిణి చేసారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మీ, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని, ఎంపిపి సుజాత, జెడ్పీటీసీలు ప్రియాంక, శ్రీనాథ్‌రెడ్డిలతో పాటు పలువురు మహిళా సంక్షేమ అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు లేని గమ్యమే మన ధ్యేయం

### ప్రజానీకం కోసమే రైల్వే
### సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ ఎకె.గుప్తా

**జనగామ, జూన్ 13 ప్రభాతవార్త :**
ప్రమాదాలు లేని గమ్యమే రైల్వే ప్రధాన ధ్యేయమని సౌత్‌సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ ఎకె.గుప్తా తెలిపారు. మంగళవారం రైల్వే బోర్డు ఆదేశాల మేరకు రైల్వే సిబ్బందికి సేఫ్టీ అండ్‌సెమినార్ కౌన్సిల్ సమావేశాన్ని జనగామ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ఎకె.గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతీయ రైల్వే ప్రమాదాలు లేని రైల్వేగా గుర్తింపు పొందిన రైల్వే అని అన్నారు. అక్కడక్కడ చిన్నచిన్న పొరపాటులతో కొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, అటువంటి ప్రమాదాలు పూర్తిస్థాయిలో నివారించేందుకు సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి అవగాహనలు కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే సిబ్బందికి పలుసూచనలు చేశారు. రైల్వేలో నియమ నిబంధనల ప్రకారం ప్రతీ ఒక్కరు పనిచేసుకోవాలని, ఎవరైనా ఎక్కడైనా షార్ట్‌కట్ పనులు చేస్తే వెంటనే రైల్వే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పని పూర్తయ్యే వరకు పనిపైనే శ్రద్ధ పెడుతూ ఉండాలని ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే అక్కడే ఉన్న స్థానిక స్టేషన్ మాష్టర్‌కు సమస్యపై రిపోర్టు చేసి దానిని పరిష్కరించే విధంగా సిబ్బంది కృషిచేయాలని ప్రత్యేకంగా సూచించారు. ఎవరైనా రైల్వే రూల్స్‌ప్రకారం పనిచేయకుండా ఇష్టపద్దతిగా చేస్తే వెంటనే రిపోర్టు చేసి ఉద్యోగం నుంచి తొలగించడం జరుగుతుందని ప్రత్యేకంగా తెలియచేశారు. కష్టపడి పనిచేసే వారికి మాత్రమే మంచి ఫలితం ఉంటుందని, ఆ ఫలితాలు ఇంక్రిమెంట్లు, ప్రమోషన్ల రూపంలో ఉంటాయని భారతీయ రైల్వేను మరింత ముందుకు తీసుకవెళ్లేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని ప్రత్యేకంగా సూచించారు. కార్యక్రమంలో సౌత్‌సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని అధికారులు, జనగామ రైల్వే స్టేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహిళ సంక్షేమంలో తెలంగాణ అగ్రస్థానం

**నెల్లికుదురు(తొర్రూరు రూరల్), జూన్ 13, ప్రభాతవార్త**

తెలంగాణలో మహిళలకు పెద్దపీట వేస్తూ వారికి అధిక ప్రాధాన్య కల్పిస్తూ మహిళ సంక్షేమంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళ సంక్షేమం కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 29వ రాష్ట్రంలో నూతనంగా ఉద్యమ పోరాటాలతో ఏర్పడిన తెలంగాణ ఆదర్శవంతమైన స్వరాష్ట్రంలో సుపరిపాలనను ప్రజలకు అందిస్తూ మాటల్లో చెప్పలేని ఆదర్శవంతమైన వినూత్న అభివృద్ధి పథకాలతో ప్రపంచానికి రోల్‌మోడల్‌గా తెలంగాణ పురోగతిని సాధిస్తూ అభివృద్ధిలో దూసుకపోతుందని అన్నారు. మహిళ సంక్షేమం కోసం వ్యక్తిగత వికాసానికి, ఒంటరి మహిళలకు పెన్షన్లు, వితంతు పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, బ్యాంకు రుణాలు, వడ్డీలేని రాయితీ, శ్రీనిధి ద్వారా రుణాలు తదితర పథకాలతో మహిళలు ఆర్థికంగా నిలబడేలా వినూత్న కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహిళలకు ప్రత్యేకమైన ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఎర్రబెల్లి చారిటుబుల్‌ట్రస్ట్ ద్వారా 10వేల మందికి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ అందించనున్నట్లు మంత్రి పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్లు శశాంక, ప్రావిణ్య, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్, సిడబ్ల్యూసి చైర్మన్ నాగవాణి, ఎంపిపిలు రాజేశ్వర్, తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసిలు జ్యోతిర్మయి, శ్రీనివాస్, మున్సిపల్




చైర్మన్ రామచంద్రయ్య, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, జిల్లా అధికారులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల బోధనకు అనుమతులు రావడం కళాశాల అదృష్టం

## విద్యాసంస్థల కార్యదర్శి వద్దిరాజు వెంకటేశ్వర్లు

## కళాశాల కమిటి శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్

వరంగల్ జూన్13 ప్రభాతవార్త:
గ్రేటర్ వరంగల్‌లోని ప్రముఖ విద్యా సంస్థ ఎవివి ఉన్నత కళాశాలకు 2023.24 విద్యా సంవత్సరం నుండి ఆంగ్లంలో బోధించుటకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు రావడం కళాశాల అదృష్టంగా బావిస్తున్నామని విద్యా సంస్థల కార్యదర్శి వద్దిరాజు వెంకటేశ్వర్లు, కళాశాల కమిటి శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్ వాది అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్ల బోధన అనుమతి రావడానికి విశేష కృషి చేసిన ఎవివి కళాశాల పూర్వ విద్యార్థి తెలంగాణ రాష్ట్ర మండలి ఉపాధ్యాక్షులు డా.బండా ప్రకాశ్ కు ఎవివి యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.
అనంతరం కళాశాల ప్రిన్స్ పాల్ ఎ.భుజెందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 8దశాబ్దాలు సమీపిస్తున్న తరుణంలో నగర ప్రజల ఆకాంక్ష మేరకు పూర్వ విద్యార్థులు కోరిక మేరకు బోధనా మాధ్యం తెలుగు నుండి ఆంగ్లం మీడియంకు బదిలీ కావడం జరిగింది. ఈ అవకాశాన్ని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు పామాజిక వేత్తలు విస్తృత ప్రచారం చేసి విజయవంతం అయ్యేల చేయాలని రానున్న తరాల పేద విద్యార్థులకు చదువుల తల్లి సరస్వతి ఆలయంగా వెలుగొందేలా సహకరించాలని విజ్ఞప్తిచేశారు.




# నకిలీ బాబాలను ఆశ్రయించి మోసపోవద్దు

## కీచక బాబా భాగోతాన్ని గుట్టు రట్టు చేసిన పోలీసులు

## వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్ రెడ్డి

వరంగల్ క్రైం జూన్13 ప్రభాతవార్త:
ఇటీవల నగరంలో దొంగ బాబాలు పుట్టుకు వస్తున్నారని నకిలీ బాబాలను ఆశ్రయించి మోసపోవద్దని వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్ రెడ్డి అన్నారు. ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో దేవుడిపై నమ్మకంతో వస్తున్న భక్తులను మోసం చేస్తున్న కీచక బాబా షైక్నాల లబ్బేను ఏనుమాముల పోలీసులు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ స్థానిక ప్రజల నమ్మకాన్ని ఆసరగా చేసుకుని భక్తులను మాయమాటలు చెప్పి మోసాలకు పాల్పదుతున్నాడని భార్య భర్తల మధ్య ఉన్న గొడవలను తెలుసుకుని ఇదే అదునుగా వారికి మాయమాటలు చెప్పి లోబరుచు కుంటున్నాడని తన దగ్గర ఉన్న నల్ల దారాలు,




ఎర్రదారాలు, మంత్రంతో కూడిన తావీదులు నిమ్మకాయలు వనమూలికలు సహాయంతో మోసం చేస్తున్నట్లుగా విచారణలో బయట పడిందని అన్నారు. బాధితుల పిర్యాదు మేరకు దొంగ బాబాను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్లు కె.శ్రీనివాసరావు, కె.జనార్దన్ రెడ్డి, ఏనుమాముల ఇన్స్‌పెక్టర్ ఎ.మహేందర్, ఎస్సైలు బి.శరత్ కుమార్, వి.లవణ్ కుమార్ తదితర సిబ్బందిని అభినందించారు.

# పాలిటెక్నిక్ ప్రవేశాల అవగాహన సదస్సు వినియోగించుకోవాలి

## పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.భైరిప్రభాకర్

వరంగల్ జూల్13 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాలల్లో ప్రవేశాల కొరకు ఈ నెల 14నుండి వరంగల్‌లో 16న పాలిసెట్ 23 క్వాలిపై అయిన విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.భైరిప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పాలిటెక్నిక్ చేయడం వలన విద్యార్థులు తమ భవిష్యత్తు ఉజ్వల బాట వేసుకోవచ్చని అన్నారు. మూడు సంవత్సరాలు డిప్లమా పూర్తి చేయడంతో అనేక ఉన్నత విద్య ఉద్యోగం అవకాశాలు ఉంటాయని డిప్లమా అనంతరం ఈ సెట్‌తో బిటెక్ రెండవ సంవత్సరంలో జాయిన్ కావచ్చని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను అభ్యసించ వచ్చని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 5రకాల డిప్లమా ప్రోగ్రామ్స్ అడ్మిషన్ ద్వారా డిసిఈ, డిఈఈఈ నందు 60 సీట్లు, డిఈసిఈ, డిసిఎస్ఈ నందు 120 సీట్లు, డిఎంఈ లో 180 సీట్లు చొప్పున మొత్తం 540 సీట్లను చేపడుతున్నారని అన్నారు. ఈ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఆహ్లాదకరమైన క్లాసులు కళాశాల వాతావరణం గ్రంథాలయం అందుబాటులో ఉన్నాయని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన కళాశాలతో పాటు హన్మకొండ జిల్లాలో మహిళా పాలిటెక్నిక్, పరకాల పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర జెంబో కమిటీని ప్రకటించిన బిజెపి పార్టీ

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుసుమ సతీష్ బాబు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు





వరంగల్ జూన్13 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధిష్టానం రాష్ట్ర జెంబో కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మంగళవారం ప్రకటించారు. రాష్ట్ర స్థాయిలో 125 మందికి పార్టీ కార్యవర్గ సభ్యులుగా ప్రకటించగా వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావులను ప్రకటించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర కమిటీని ప్రకటించినట్లుగా పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా ఒబిసి మోర్చా కార్యదర్శిగా నార్లగిరి వెంకటేశ్

ఎల్కతుర్తి జూన్13 ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లా జిల్లా ఒబిసి మోర్చా కార్యదర్శిగా నార్లగిరి వెంకటేశ్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఒబిసి రాష్ట్ర అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నార్లగిరి వెంకటేశ్ మాట్లాడుతూ బిజెపి పార్టీకోసం శాయ శక్తులా కృషి చేస్తానని తన మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా రాష్ట్ర నాయకత్వం ఆదేశానుసారం నడుచుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాంపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ సీతారామ చంద్రస్వామి భవ్య ఆలయ శంకుస్థాపన

హసన్‌పర్తి జూన్13 ప్రభాతవార్త:
వరంగల్ మహానగరంలోని 66వ డివిజన్ హసన్‌పర్తి ఆర్టీసి ఎంప్లాయిస్ ముదిరాజ్ కాలనీ సమీపంలో నేడు శ్రీ సీతారామ చంద్రస్వామి భవ్య ఆలయ శంకుస్థాపనకు భూమి పూజ నిర్వహించనున్నట్లు శ్రీ శ్రీరామ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ హాజరు అవుతున్నట్లు ఈ కార్యక్రమం మహోత్సవానికి రామ భక్తులు మండల గ్రామ ప్రజలు ప్రతి ఇంటినుండి కదలి రావాలని ట్రస్టు సభ్యులు తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

## వరంగల్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటన



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
వరంగల్ నగరంలో ఈ నెల 17న రాష్ట్ర ఐటి పురపాలక, ఐటి శాఖ మాత్యులు, కేటిఆర్ నగర పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమీషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీతో పాటు బల్దియా, కూడాకు సంబంధించిన అధికారులు వరంగల్ నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పోచమ్మమైదాన్ ప్రాంతం నిర్మించనున్న హరితహోటల్ ప్రాంతాన్ని లక్ష్మి మెగా టౌన్‌షిప్‌లో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూమ్ జర్నలిస్టు కాలనీ ఆజాంజాహీ మైదాన ప్రాంతం, కిలా వరంగల్ ప్రాంతంలో గల పురావస్తు శాఖ భవనం తదితర ప్రాంతాల్లో పర్యటించి సమర్థవంతగా ఏర్పాట్లకు తగు సూచనలు చేశారు. మంత్రి పర్యటన విజయవంతం చేయడానికి వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమీషనర్ అనిసుర్‌రషీద్, కూడా సిపివో అజితేరెడ్డి, ఆర్డీవో మహేందర్‌జీ, బల్దియా ఎస్ఈ కృష్ణారెడ్డి, సిఎంహెచ్‌వో డా.రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, కూడా సెక్రటరి డా. మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో జోరుగా నకిలీ విత్తనాల సరఫరా

## వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎసిపి.జితెందర్ రెడ్డి




వరంగల్ క్రైం జూన్13 ప్రభాతవార్త:
ఉమ్మడి వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని వరంగల్ టాస్క్‌ఫోర్స్, మామునూర్ పోలీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా అరెస్టు చేశారు. నిందుతుని నుండి ఒక లక్ష ఐదువేల విలువ చేసే 50కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ మహారాష్ట్రకు చెందిన చందోల్ ఫొలేశ్వర్ అనేవ్యక్తి మంగళవారం నాయుడు పెట్రోల్ పంపు సాధారణ తనిఖీల్లో బాగంగా పట్టుబడ్డాడని నిందుతున్ని విచారించగా ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా నుండి హన్మంతు అనే వ్యక్తి దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లుగా వివరించాడు. ఈ సమావేశంలో ఇన్స్‌పెక్టర్లు కె.శ్రీనివాసరావు, కె.జనార్దన్ రెడ్డి, ఎస్సైలు బి.శరత్ కుమార్, వి.లవణ్ కుమార్, డి.రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమంకోసం అహర్నిశలు పనిచేస్తున్న సీఎం కేసీఆర్

## - చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు

**పాలకుర్తి, జూన్ 13 ప్రభాతవార్త :** మహిళల సంక్షేమంకోసం రాష్ట్ర సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తూ మహిళ పక్షపాతిగా మారాడని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బృందావన్ గార్డెన్ తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ పాలకసంస్థ మేయర్ గుండు సుధారాణి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమారన సుల్తానియా, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళల పక్షపాతి, మహిళ సంక్షేమంకోసం ఆలోచించి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన అన్నారు. ఆలోచనలు రాష్ట్రంలో పథకాలుగా మారి దేశానికి ఆదర్శంగా నిలిచాయని, కాంగ్రెస్, బీజేపీలకు చిల్లర రాజకీయాలు చేయడం తప్ప వేరే తెలియదని, కాంగ్రెస్, బీజేపీలు అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నాయని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేకించి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఆకాశంలో సగంకానీ అవకాశాల్లో సగం రాలేదని, అలా అవకాశాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ ఈ దశాబ్ది వేడుకల మహిళల సంక్షేమ ఉత్సవాలు జరపడం సంతోషదాయకం అన్నారు. ఈసభను చూస్తుంటే పండుగ వాతావరణం కనిపిస్తుందని, కేసీఆర్ కంటే ముందు ఇన్ని అవకాశాలు, ఇంత సంక్షేమం చూడలేదన్నారు. పథకాలు అన్ని మహిళల పేరుతో ఇస్తున్నారని, కేసీఆర్ ఒక తండ్రిస్థానంలో ఉండి ఆలోచించి ఆరోగ్య




పథకాలు తెచ్చారని ఆమె చెప్పారని, దయన్నలాంటి ఎమ్మెల్యే మీకు ఉండటం మీ అదృష్టం అన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్‌కు రాలేని నిధులు మన పాలకుర్తికి తెచ్చిన గొప్ప నాయకుడు మన దయన్న అని కొనియాడారు. సందీప్‌కుమార్ సుల్తానియా మాట్లాడుతూ మహిళలకోసం చేపట్టిన ప్రతీ కార్యక్రమం విశేషమైనదని, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, జ్యోతి, బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీలు పి.శ్రీనివాసరావు, భార్గవి, సత్తెమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పురుషులకంటే మహిళల శాతం పెరిగింది

### -సమాజంలో వేగుచుక్కల లాంటివారు

### -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య




**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 13 ప్రభాతవార్త :** ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు సమాజంలో వేగుచుక్కలాంటి వారని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. రాష్ట్రం ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని శివునిపల్లి గ్రామంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో మాతా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఆర్డీవో కృష్ణవేణి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న క్రమంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా మహిళ సంక్షేమ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశంలో పురుషులకంటే మహిళల శాతం పెరిగిందన్నారు. ప్రస్తుతం మహిళలు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్ష అన్నారు. రాజ్యాంగాన్ని తు.చ.తప్పకుండా పాటిస్తున్న సీఎం కేసీఆర్ మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తేనే అభివృద్ధి చెందినట్లని వారికోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరు మానవత్వం కలిగి ఉండాలని, సామాజిక బాధ్యతతో మెదలుతు ప్రతీ ఒక్కరిని ప్రేమగా చూడాలన్నారు. ఆశా వర్కర్లు అంగన్‌వాడీ టీచర్లు సమాజాన్ని చైతన్యపరుస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో వారు వేగుచుక్కలుగా పనిచేస్తున్నారని గమనించిన సీఎం ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లను గుర్తించి వేతనాలు పెంచారని తెలిపారు. ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమాజంలోని పూర్తి సమాచారం ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్ల వద్ద ఉంటుందని అందుకే అధికారులు ముందుగా వారిని కలిసి సమాచారం సేకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఏసీపీ రఘుచందర్, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, గుర్రంరాజు, సీడీపీవో ఫ్లోరెన్స్, ఆశా వర్కర్లు,పాల్గొనా న్నరు.

## నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

జనగామ టౌన్, జూన్ 13 ప్రభాతవార్త : నేడు (బుధవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్ ఏఈ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాజున జనగామ పట్టణంలో అభివృద్ధి పనులు చేయుటకు కొత్తకరెంట్ లైన్ ఏర్పాటు చేయుటకు పనులు చేసే అవకాశం ఉందని, ఈసందర్భంగా పట్టణంలోని బాలాజీనగర్, జ్యోతినగర్, కళ్లెం కమాన్‌వైపు, సెయింట్‌మేరీ స్కూల్, కోటిరత్నం ఆస్పత్రి సంబంధిత తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిలిపివేయబడుతుందని తఎలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతున్నందున, మెరుగైన సేవల కొరకై విద్యుత్ శాఖ సిబ్బందితో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చిల్పూర్, జూన్ 13 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని మాజీ ఎంపీటీసీ కట్ట కొమురయ్య మరణించినందున ఆయన పార్థీవ దేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండపార్టీ అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ



**చిల్పూర్, జూన్ 13 ప్రభాతవార్త :** చిల్పూర్ గ్రామానికిచెందిన మాజీ ఎంపీటీసీ కట్ట కొమురయ్య మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయేల్ రాజు పరామర్శించారు. కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు శోభ, ఫతేపూర్ పీఏసీఎస్ డైరెక్టర్ ఉమ్లనాయక్, ఘన్‌పూర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, సింగపురం నాగయ్య, సీనియర్ నాయకులు ఉప్పలయ్య, ఐలయ్య, రాజు, కృష్ణ , ప్రశాంతి పాల్గొన్నారు.

జనగామ వార్త

## ట్రాన్స్‌ఫార్మర్‌ల రాగితీగ దొంగిలించే ముఠా అరెస్ట్

### -ఏసీపీ దేవేందర్‌రెడ్డి




**జనగామ, జూన్ 13 ప్రభాతవార్త :** బచ్చన్నపేట మండలంలోని పరిసర ప్రాంతాల గ్రామాల్లో గత కొంతకాలంగా ట్రాన్స్‌ఫార్మర్‌లలోని రాగితీగ దొంగతనాలు జరిగాయి. వీటిపై ట్రాన్స్‌కో అధికారులు రైతులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసుకుని విచారణలో ఉన్నామని జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ నవీన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన క్రైమ్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఇటీవల రైతుల వ్యవసాయ బావులవద్ద గల ట్రాన్స్‌ఫార్మర్లను ఆఫ్‌చేసి పగులకొట్టి కాపర్ వైర్ చోరీ చేయడం జరిగిందన్నారు. ఈవిషయంపై బచ్చన్నపేట పోలీస్, జనగామ క్రైం టీం సంయుక్తంగా కలిసి దొంగతనం చేసిన వ్యక్తులను పట్టుకోవడం జరిగిందన్నారు. పోల సిద్దయ్య, ఎరుకల, వృత్తికూలీ, గజ్వేల్, వనం నాగయ్య పరారీలో ఉన్న వ్యక్తులు గజ్వేలకు చెందిన వనం వెంకటయ్య, వనం నర్సింహులు, కండెల వెంకన్న పై ఐదుగురు వ్యక్తులు ఒకే కుటుంబానికి చెందిన దగ్గరి బంధువులు అంతా వీరు ఒక ముఠాగా ఏర్పడి బచ్చన్నపేట, దేవరుప్పుల, లింగాలఘణపురం, రఘునాథపల్లి ఏరియాలలో మొత్తం ఏడుచోట్ల దొంగతనం చేశారు. దాంట్లో 210కేజీల రాగితీగ రూ.2.10 విలువగల రాగి తీగ దొంగతనం జరగగా 130కేజీల రాగి తీగ రూ.1.30విలువగల రాగితీగ స్వాధీనం పర్చుకుని ఏ1 పోల సిద్దయ్య, ఏ2గా వనం నాగయ్యలను కోర్టులో హాజరుపర్చడం జరుగుతుందన్నారు. మిగిలిన పరారీలో ఉన్న వారిని కూడా పట్టుకుని కోర్టులో హాజరుపర్చడం జరుగుతుందన్నారు. ఈకేసులో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ ఎండి.జమాలుద్దీన్, బి.అనిల్‌కుమార్, జనగామ క్రైం టీం ఎఎస్ఐ శ్రీనివాస్‌రాజు, కానిస్టేబుల్ రమణ, మహేష్‌లను ఏసీపీ దేవేందర్‌రెడ్డి అభినందించారు.

## పద్మశాలీలను అందరిని కులవృత్తుల జాబితాలో చేర్చాలని డిమాండ్



**చిల్పూర్, జూన్ 13 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని పద్మశాలి మండల సెక్రటరీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో కొంతమంది బీసీ కులవృత్తుల వారికి చేతివృత్తుల వారికి ఒక మంచి ఉపాధి అవకాశాన్ని ఒక లక్షరూపాయలు చొప్పున పూర్తి సబ్సిడీతో ప్రకటించడం హర్షనీయం. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పద్మశాలీలు చాలామంది వృత్తి పనిచేసుకుంటు మిగతా వారు చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి సంఘం గుర్తింపును ఈ మధ్యనే అనుబంధ సంఘంగా రిజిష్టర్ నెంబర్ ఇవ్వడం జరిగిందని, దీనిలో భాగంగానే కొంతమంది పద్మశాలీలు ఇతర వృత్తులను కూడా అనేక చేస్తున్నారని, కావున వారికికూడా వర్తింపచేయాలని పద్మశాలిసంఘం మండల జనరల్‌సెక్రటరీ డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు పద్మశాలీలను అందరిని కులవృత్తుల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రారంభమైన చిరుతల రామాయణ మహోత్సవ కార్యక్రమం

## - ఆర్థిక సహాయం అందజేసిన యుప్ టివి అధినేత



వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో చిరుతల రామాయణం మహోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ప్రాచీన కళళలను ప్రోత్సహించాలని, యువకులు ఈ ప్రాచీన నాగరికత పై అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జడల పద్మలత రమేష్, ఉప సర్పంచ్ చింతల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ పత్తి దేవేందర్ రెడ్డి,గురువులు సింగిరెడ్డి మోహన్ రెడ్డి, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, పాత్రదారులు కర్ర రవీందర్ రెడ్డి, నల్ల కోమల్ రెడ్డి, తోడెటి శ్రీనివాస్, రవి యాదవ్, తిరుపతి, ఓదెలు, ఐలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

- ఆర్థిక సహాయం అందించిన యుప్ టివి అధినేత

మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో జరిగే చిరుతల రామాయాణ కార్యాక్రమానికి ఆర్థిక సహాయం కావాలని సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, నర్సింగాపూర్ గ్రామ పెద్దలు యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ని అడగగా స్పందించి వెంటనే తన అనుచరుల ద్వారా 15,116 రూపాయలను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, వీణవంక మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ హమీద్, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ సమ్మిరెడ్డి, దసారపు లోకేష్, సమ్మిండ్ల చిట్టి, తాళ్ళపల్లి కుమారస్వామి, సమ్మిరెడ్డి, సిరిగిరి శేఖర్, తొట్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖ ఆధ్వర్యంలో రంగోలి ముగ్గుల పోటీలు

## - విజేతలకు బహుమతులు అందజేత



తంగళపల్లి, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగోలి ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీల్లో బోయిని అంజలికి మొదటి స్థానంలో నిలువగా ఎంపీపీ పడగల మానస, సర్పంచ్ అంకారపు అనిత, ఎస్ఐ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కందుకూరి రామాగౌడ్, రాపల్లి ఆనందం, పడగల రాజు, మహిళలు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహిళా సంక్షేమంలో మన తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం



గంగాధర ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక మహిళా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంగాధర మండల కేంద్రంలోని విఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళ సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చావునోట్లో తలపెట్టి బరి గీసి నిలబడి కెసిఆర్ రాష్ట్రాన్ని సాధించిందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ ద్వారా ఒక లక్ష నూటపదహారు రూపాయలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రామని అన్నారు. గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్‌లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టె గర్భిణీలను క్షేమంగా ఇంటికి వెళ్లేందుకు అమ్మఒడి పథకం, బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలను పంపిణి, ఆసరా పెన్షన్ల ద్వారా ఎంతోమంది వృద్ధులకు వితంతులకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. అంగన్‌వాడి కార్యకర్తలుగా ఉన్నవాళ్లను అంగన్‌వాడి టీచర్లుగా చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రమేష్‌బాబను సత్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు



వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబును స్థానిక సంగీత నిలయంలో బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయవాదుల ఆహ్వానం మేరకు ఈ నెల 23 తర్వాత బార్ అసోసియేషన్ ఏర్పాటు కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ గుడిసె సదానందం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట రాజు, కార్యదర్శి నక్క దివాకర్, ఉపాధ్యక్షులు గడ్డం సత్యనారా యణరెడ్డి, లైబ్రరీ కార్యదర్శిమనోహర్, కార్యవర్గ సభ్యులు గంగరాజు, నర్సింగరావు, గంప రమేష్, శ్రీనివాస్, హన్మాండ్లు పాల్గొన్నారు.

# కాశీకి వెళ్లిన జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు



చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని పలువురు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు కాశీకి వెళ్లారు. ఈ మేరకు స్థానిక జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారిని దర్శనం చేసుకోగా, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీబాష్యం నవ్యకుమార్‌లు, సింహచలం జగన్‌మోహన్‌స్వామి వేద మంత్రాల సాక్షిగా వారికి పూజలు చేసి ఆశీర్వదించి పంపించారు. సకల మానవళి సంరక్షణ లోక కళ్యాణార్థం సేవాదళ్ సభ్యులు కాశికి దైవ దర్శనానికి వెళ్లారు.

# చొప్పదండిలో ఘోర రోడ్డు ప్రమాదం

## - ముగ్గురు మృతి







చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. ఎస్సై ఉపేంద్రచారి అందించిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు ముందు గల ప్రదాన రహదారిపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. రెండు బైకులు వెగంగా డీకోనడంతో చొప్పదండి పట్టణానికి చెందిన బీమనాథుని నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన వేల్పుల మహేష్ యాదవ్, పాలకుర్తి చరణ్‌గౌడ్‌లు తీవ్రంగా గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా ఒకరు మార్గ మద్యంలో మృతిచెందగా మరొకరు ఆసుపత్రిలో మృతిచెందారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు.

# ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు



చందుర్తి, ప్రభాతవార్త :
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో రంగోళి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళలకు యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు సిరిసిల్లలో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజల భద్రతనే లక్ష్యంగా పోలీసుశాఖ విధులు నిర్వహిస్తుందన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్ పోలీసుశాఖ పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుశాఖ విధులు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణం

వేములవాడ, ప్రభాతవార్త :
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా లోకకళ్యాణం కొరకు వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్థానిక మహిళలతో సామూహిక లలిత సహస్రనామ విష్ణు సహస్రనామ పారాయణం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, అర్చకులు శరత్, తమ్మల వెంకన్న, అర్చకులు, మహిళలు, భక్తులు అధికారులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మహిళా సాధికారతకు ప్రభుత్వం పటిష్ట చర్యలు

**స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు**

**పోలీస్ నియామకాల్లో 33 శాతం**

**వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర**

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*



మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. మంగళవారం సామల గార్డెన్స్‌లో రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, ముఖ్యమైన శాఖలలో జిల్లా అధికారులుగా పనిచేస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మహిళ అధికారులు పలు శాఖలలో పని చేస్తూ జిల్లాలో అద్భుతమైన ఫలితాలను సాధించారని కొనియాడారు. ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం స్థానిక సంస్థల్లో మహిళలకు 50, పోలీస్ నియామకాల్లో 33 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయటం జరిగిందని వెల్లడించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భర్తల సహకారంతో అన్ని రంగాల్లో ముందున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్‌లకు వేతనాల పెంపు చేసిందని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకం ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెలు తొలగించటం అన్యాయం

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించటం అన్యాయం అని, గుడిసెలను తొలగించిన అధికారులను సస్పెండ్ చేయాలని సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎం జిల్లా కమిటీ ఆద్వర్యంలో మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం వెనుక భాగాన పది ఎకరాల స్థలంలో పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న క్రమంలో మున్సిపాలిటి, కలెక్టర్ కార్యాలయం, రెవిన్యూ, అటవీ, పోలీస్ వాళ్ల సహాయంతో జేసీబీలను పెట్టి అక్రమంగా తొలగించటం జరిగిందని ఆరోపించారు. ఇప్పటికి నాలుగు సార్లు తొలగించటం జరిగిందని, గుడిసెలలో ఉంటున్న వారిపై దౌర్జన్యంకు పాల్పడ్డారని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని అన్నారు. ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న పేదలకు 125 గజాల స్థలం ఇచ్చి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఎండి రఫీ, శ్రీధర్, శేఖర్, చిన్న రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టీపీలో పలువురి చేరిక

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల నుండి అధిక సంఖ్యలో యువకులు అటికాపురం మహేష్ నేతృత్వంలో వైఎస్సార్ టీపీలో చేరటం జరిగిందని జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ వెల్లడించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద జోవర్ధన్, దొండపాటి మధుకర్‌రెడ్డి, నరేష్‌రమేష్, నవీన్, రాంచరణ్, హర్షిత్, సాయి, ప్రసాద్, శ్రీకాంత్, రాజ్‌కుమార్, రేవంత్, శ్రీహరి, రాకేష్, ప్రవీణ్, సాయిచంద్ పాల్గొన్నారు.

## డైరెక్టర్‌కు కాంట్రాక్ట్ కార్మికుల వినతి పత్రం

*కోల్‌బెల్ట్, జూన్13, ప్రభాతవార్త*



సింగరేణి డైరెక్టర్ ఫా బలరాంకు కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యల ను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. సింగరేణిలో ఎన్నికల నిర్వహణ కోసం డిప్యూటి లేబర్ కమీషనర్ కార్యాలయం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశం వద్ద మంగళవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, 2022 సెప్టెంబర్ 26న చేసిన ఒప్పందం అమలు చేయాలని, సింగరేణి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బి మదు, కంపేటి రాజయ్య, ఓదెలు, కుమారి, అరవింద్, బానయ్య, సుధాకర్, సంపత్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్‌యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్‌గా డా.శ్రీధర్‌కుమార్‌లోధ్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు మంగళవారం జూమ్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఇందులో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్‌గా శ్రీధర్‌కుమార్ లోధ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో డాక్టర్ శ్రీధర్‌కుమార్ కేయూ కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులుగా అదేవిధంగా అధ్యక్షుడుగా తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్‌కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉన్నది గత ఏడు సంవత్సరాల నుంచి కూడా కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తిగా ఈ చైర్మన్‌కి ఎన్నిక కావడం అభినందనీయమని కాంట్రాక్టు అధ్యాపకులు అందరు అభినందనలు తెలియచేశారు. కేయూ నుంచి అలాగే కో చైర్మన్‌గా జరుపుల చందులాల్, కో కన్వీనర్‌గా డాక్టర్ ఓ రవీందర్, డా.బి.అనిల్‌కుమార్, ఉమెన్ కన్వీనర్‌గా డా.జి.మధుశ్రీ, కో ఉమెన్ కన్వీనర్‌గా బి.మంజుల స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఆర్‌డి.ప్రసాద్, టెక్నికల్ ఇన్‌చార్జిగా డా.ఎం.సంగీత్‌కుమార్ ఎన్నికైనందుకు కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల నుంచి వీరికి అభినందనలు తెలియచేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో తరగతులు ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2023-24 వార్షిక విద్యాసంవత్సరం సోమవారం నుంచి ప్రారంభమైందని విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. అదేవిధంగా ఈనెల 20వ తేదీ నుంచి సెకండ్ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడుతాయని ఈ ప్రాక్టికల్ పరీక్షలు రోజుకు మూడు షెడ్యూల్‌లో నిర్వహించబడుతాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 66మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలలో 66మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఏకశిల డిగ్రీ కళాశాల జనగామలో ఒకరు, ఏబీవీ డిగ్రీ కళాశాల జనగామలో ఒకరు, ప్రతిభ, డిగ్రీ కళాశాల చేర్యాలలో ఒకరు, వివేకానంద డిగ్రీ కళాశాల ఇచ్చోడలో 57మంది, ఛత్రపతి డిగ్రీ కళాశాల ఇచ్చోడలో ఆరుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ తిరిగి అప్పగింత

*రాయపర్తి, జూన్ 13, ప్రభాతవార్త*




ఓ బాదితుడు పోగొట్టుకున్న ఫోన్‌ను పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తిరిగి అప్పగించిన సంఘటన రాయపర్తి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాయపర్తికి చెందిన చిన్నాల రాజు అనే వ్యక్తి తన మొబైన్‌ను పోగొట్టుకున్నట్లు రాయపర్తి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆ మొబైల్‌ను ట్రాక్ చేసి గుర్తించి బాదితునికి ఎస్ఐ బండారి రాజు, కానిస్టేబుల్ సంపత్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే బాదితులు తమ దగ్గరలో ఉన్న పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఇప్పుడున్న అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సిగ్నల్స్ సహాయంతో వెంటనే సేకరించవచ్చున్నారు.

## మహిళాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, జూన్ 13, ప్రభాతవార్త*

మహిళలకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దామెర మండలం దుర్గంపేట గ్రామంలోని ఆర్‌కే కన్వేన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ దినోత్సవం నియోజకవర్గ స్థాయి వేడుకల్లో హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం పాటుపడుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశపెట్టని విప్లవాత్మక పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని కొనియాడారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణకు, భద్రతకు, అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రభుత్వమని అన్నారు. పరకాల, నడికుడ, పరకాల మున్సిపాలిటి, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని మహిళా ప్రతినిధులు, అన్నిశాఖల మహిళా అధికారులు, ఐసిడిఎస్, సిడిపివో, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, ఐకేపి ఏపిఎంలు, వివోఏలు, ఏపివోలు, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు మహిళా పంచాయతీ కార్యదర్శులున్నారు.

# భూకబ్జాదారులను జైలుకు పంపడం ఖాయం



**మహబూబాబాద్, జూన్13, ప్రభాతవార్త**

భూకబ్జాలకు పాల్పడుతున్న మహబూబాబాద్ ఎంపి, ఎమ్మెల్యేలను జైలుకు పంపడం ఖాయం అని ఆదివాసి కాంగ్రెస్ జాతీయ వైస్ చైర్మన్ బెల్లయ్యనాయక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 150 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మానుకోట భూకబ్జాదారుల లిస్ట్‌లో మొదట ఎంపి, ఎమ్మెల్యే పేర్లు ఉన్నాయని వారిని జైలుకు పంపడం ఖాయం అన్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్‌గా మార్చి పట్టాలు జారీచేసిన రెవెన్యూ అధికారులు కూడా జైలుకు వెళ్లడం తప్పదన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాపెట్టిన జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాట్లు విక్రయిస్తున్న పరిస్థితి మానుకోటలో ఉందని, మున్సిపల్ కార్పోరేటర్‌లు కలెక్టర్‌కు పిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. మానుకోట పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసెలను ఎంపి, ఎమ్మెల్యే బలవంతంతోనే అధికారులు తొలగిస్తున్నారని ఆరోపించారు. గుడిసెవాసులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అదేవిధంగా రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదలు వేసుకున్న చోటే పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షల సహాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలపై స్పందించే అధికారులు రాజకీయ నాయకులు కబ్జాచేస్తుంటే ఎందుకు స్పందించడం లేదో సమాదానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఎస్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌నాయక్, మాజీ పట్టణ అధ్యక్షులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధృవీకరణ పత్రాల మంజూరిలో నిర్లక్ష్యాన్ని విడనాడాలి



**మహబూబాబాద్, జూన్13, ప్రభాతవార్త**

కుల, ఆధాయ ధృవీకరణ పత్రాల మంజూరి విషయంలో తహశీల్దారు కార్యాలయ అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్‌కుమార్ కోరారు. మంగళవారం సంబందిత సమస్య పరిష్కారానికై తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెలలోనే అనేక రకాల ప్రవేశ పరీక్షలైన ఎంసెట్, పిజిసెట్, ఎడ్‌సెట్, పాటిసెట్, బిసి,ఎస్సి,ఎస్టి,మైనార్టీ అన్ని గురుకులాల ఎంట్రెన్స్ టెస్ట్‌లకు, సర్టిఫికెట్‌ల వెరిఫికెషన్ ఇప్పుడే ఉండడం వలన కులం, ఆదాయం, నివాసం, గాప్, లోకల్, ఇతర సర్టిఫికెట్‌ల కోసం విద్యార్థులు, నిరుద్యోగులు తహశీల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి అదనపు అధికారులను నియమించి సర్టిఫికెట్‌లు మంజూరి చేయాలని, తహశీల్దారు కార్యాలయంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాగం లోకేశ్,మేక వెంకటేష్, ఇరుగు వెంకటేష్, వికాస్, రాంబాబు, హర్షవర్ధన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుడిసెలు కూల్చడం దుర్మార్గం



**మహబూబాబాద్, జూన్13, ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ భూమిలో ఇండ్లులేని పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను కూల్చడం దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు విమర్శించారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా పట్టించుకొని అధికార యంత్రాంగం నిలువనీడలేనిపేదలు, వివిధ రంగాల కార్మికులు వేసుకున్న గుడిసెలను కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగిస్తామని చెప్పే పాలకులు రాజ్యాంగాన్ని విస్మరించడం వల్లనే పేదలు గూడు కోసం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలు వేసుకున్న గుడిసెల పట్ల దుర్మార్గమైన చర్యలు విడనాడి పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనియెడల కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, జూన్ 13, ప్రభాతవార్త**

మండలంలోని పుల్లయ్యబోడు గ్రామంలో మంగళవారం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో ట్రైబెల్ వెల్ఫేర్ ద్వారా ఒక కోటి 36లక్షలు మంజూరి అయ్యాయి. అట్టి నిధులతో ఎర్రగడ్డ తండా నుంచి లింగ్యాతండా మీదుగా గూడూరు మండలం మదనాపురం వరకు రోడ్డు నిర్మాణం చేయనున్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బోడ సమ్మునాయక్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల్లో అభివృద్ధి ఫలాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందన్నారు.ఇందుకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు. రానున్న రోజుల్లో తండాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రైతులను మోసం చేస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తాం

**మరిపెడ, జూన్13, ప్రభాతవార్త**



ఫర్టిలైజర్స్ అండ్ ఫస్టిసైడ్స్ వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చి మోసం చేస్తే వ్యాపార లైసెన్స్‌లు రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి బొడ వీరాసింగ్ వ్యాపారులను హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. వ్యాపారులు గుర్తింపు పొందిన విత్తనాలు, మందులు మాత్రమే విక్రయించాలన్నారు. రైతులు తీసుకున్న వస్తువులకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలన్నారు. స్టాక్‌బోర్డు, ధరలపట్టికపై పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. కాలంచెల్లిన ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు విక్రయించోద్దన్నారు. 450గ్రామాల పత్తివిత్తన పాకెట్ ధర కేంద్రం నిర్ణయించిన రూ.853కు మాత్రమే విక్రయించాలన్నారు. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట ఎఈవో సైదమ్మ, జావిద్ తదితరులు ఉన్నారు.

## ఉపాద్యాయులకు శిక్షణ తరగతులు



**మహబూబాబాద్, జూన్13, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక పథకం ఎంవోఎంబిలో భాగంగా కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా డిజిటల్ విద్య అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని 74పాఠశాలలకు ఐఎఫ్‌పిలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రోగ్రామ్ సమన్వయ కర్త ఎం.సదయ్య తెలిపారు. మంగళవారం ఉపాద్యాయులకు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మీద శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. 48పాఠశాలల నుండి ప్రతి పాఠశాలకు ఇద్దరు చొప్పున శిక్షణ ఇవ్వడం జరిగిందని, మొత్తం 96మంది ఉపాద్యాయులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కికోర్స్ డైరెక్టర్‌గా ప్రధానోపాద్యాయులు సిహెచ్ మధు, డిఆర్‌పిలు మహేష్, నాగముని, వీరన్నలు పాల్గొనగా ఎల్‌జి కంపెనీ నుండి వచ్చిన ట్రైనర్ జగదీష్ పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## ఆకలి కేకల ఫోరం మండల కన్వీనర్‌గా పవన్

**నల్లబెల్లి, జూన్ 13, ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారుల ఆకలికేకల ఫోరం నల్లబెల్లి మండల హడక్ కమిటి కన్వీనర్‌గా మండలంలోని ముచ్చింపుల గ్రామానికి చెందిన బొట్ల పవన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని మంగళవారం తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాలు చేసిన ఉద్యమకారుల ఆధ్వర్యంలో నూతనంగా తెలంగాణ ఉద్యమకారుల ఆకలికేకల ఫోరంను హడక్ కమిటిగా ఏర్పాటు చేసుకున్నారు. దీనికి హడక్ కమిటీ ఎన్నినర్‌గా పవన్‌ను కో కన్వీనర్‌లుగా మాలోతు నాంకు, పరికి కోర్నేల్, బత్తిని మల్లయ్య, గోనెల నరహరి, వేముల రాజు, మామిండ్ల పెద్ద ఐలయ్య, మామిండ్ల చిన్న ఐలయ్య, ఎన్నమల్ల నర్సయ్య, కొయ్యాడ కుమారస్వామి, పల్లకొండ రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా పవన్‌మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల కన్వీనర్‌గా బాధ్యతలు అప్పచెప్పిన తోటి ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో చెరుకుగా ఉద్యమించిన సంఘటనలకు దీటుగా ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తానని ఆయన పేర్కొన్నారు.

# యువత విజ్ఞాన రంగంలో రాణించాలి

**-మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్**

నెల్లికుదురు, జూన్ 13, ప్రభాతవార్త



భారతదేశ యువత విజ్ఞాన రంగంలో రాణించాలని, విజ్ఞానంలో అణిముత్యాలను గుర్తించేందుకే రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్విజ్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నట్లు మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాం నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్విజ్ కాంపిటేషన్‌కు సంబందించిన బ్రోచర్‌ను మహిళా కాంగ్రేస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ,స్థానిక మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు ఎదెళ్ళ యాదవరెడ్డితోపాటు పలువురు పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలోనే కాదు యావత్తు భారతదేశ యువతను విజ్ఞానరంగంలో వైపు మరల్చి విజ్ఞానవంతులను చేయడానికి ఆనాడు మహానీయుడు రాజీవ్‌గాంధీ భారతదేశంలోకి సాఫ్టువేర్ రంగాన్ని విశేష కృషిచేశాడన్నారు. ఆయన సాఫ్టువేర్ రంగాన్ని తీసుకరావడంతో నేడు భారతదేశం సాఫ్టువేర్ రంగంలో ప్రపంచ దేశాలకు పోటీపడ్తుందన్నారు. అందుకే రాజీవ్‌గాంధీకి ఇష్టమైన సాఫ్టువేర్ రంగంలో యువతను మరింత ముందుకు తీసుకపోవడానికి, ఉత్సహపర్చడానికి, బహుమతులను అందచేస్తూ కాంగ్రేస్ పార్టీ పక్షాన రాజీవ్‌గాంధీ అన్‌లైన్ ఇంటర్నేషనల్ క్విజ్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్, మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, ఎస్సీ సెల్ నాయకులు ఎచ్ మల్లేషం,నాయకులు చట్ల యాకయ్య,గడ్డం అరుణ్‌కుమార్, వెంకట్రాం రెడ్డి,లింగ్యానాయక్, యాకుబ్‌నాయక్‌పాల్గొన్నారు.

# నిరుపేదల ఇండ్లను కూల్చివేయడం బాదాకరం

నెల్లికుదురు, జూన్ 13, ప్రభాతవార్త



జిల్లా కేంద్రం మహాబాద్‌లో నిరుపేదలు వేసుకున్న ఇండ్లను రెవిన్యు అధికారులు కూల్చివేయడం బాదాకరమని,ఈ విషయంలో ప్రభుత్వం తీరును సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ఓ వైపు ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని చెప్పుకుంటునే మరోవైపు పేదల నిర్మించుకున్న ఇండ్లను తొలగించడంలో అంతర్యమేమిటనీ ప్రశ్నించారు ? రాష్ట్రంలో కోట్ల రూపాయల భూములను ఖాబ్జదారులు ఆక్రమించుకుంటే పట్టించుకొని రెవిన్యు అధికారులు పేదలు ఇండ్లను మాత్రము తొలగించడం విడ్డూరం అన్నారు. ప్రభుత్వం తీరును మార్చుకోకుంటే అధికారుల వైఖరిని నిరసిస్తూ భూపోరాటాలు చేయడానికి సిద్ధపడ్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు,పెరుమాండ్ల బాబుగౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లక్ష సాయం పథకం గడువు పొడగించాలి

**- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఇటీవల మంచి ర్యాల సభలో రాష్ట్రంలో ఉన్న కొంత మంది బిసి కులాల వారికి కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయలు సహాయం చేస్తామని ప్రకటించడం సంతోషకరమైనప్పటికీని, బిసిలో ఉన్న మిగతా కులాల వారికి ఈ పథకాన్ని వర్తింపజేయకపోవడం వల్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చెందుతున్నారని, బిసికి చెందిన అన్ని కులాల వారికి ఈ పథకాన్ని వర్తింపజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఈ పథకం గడువు పొడగించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్యతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ పథకం గడువు ఈ నెల 20 వరకు ఉండటం వలన లబ్ధిదారులు దీనికి సంబంధించిన ధ్రువీకరన ఫత్రాలు తీసుకోవం కోసం మీ సేవ కేంద్రాల వద్ద, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పథకం గడువు పొడగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బిసి బంధు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు టి.రమేష్ కుమార్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, కుమారస్వామి తదితరులున్నారు.

## ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు

**-డిటివో కొండల్ రావు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా రవాణ శాఖ అధికారి కొండల్ రావు అన్నారు. మంగళవారం జిల్లాలో విద్యాసంస్థల బస్సులను తనీఖిలు నిర్వహించగా ఇల్లంతకుంట మండలంలో రెండు , చందుర్తి మండలంలో ఒక్కటి,వేములవాడ మండలంలో ఒక్కటి ఎల్లారెడ్డి పేట మండలంలో ఒక్కటి సీజ్ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా డిటివో మాట్లాడుతూ ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.విద్యా సంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో బస్సులను వెంటనే ఫిట్‌నెస్ చేసుకొవాలని పాఠశాల యాజమానులకు సూచించారు. 15 సంవత్సరాల దాటిన విద్యా సంస్థల బస్సులు ఎట్టి పరిస్దితిలో రోడ్లపై తిరగరాదని అన్నారు. బస్సులకు అన్ని దృవపత్రాలను ఉంచుకోవాలని అన్నారు.వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలో రవాణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

## ఎంపిపి ఎర్రబెల్లి మాదవికి సన్మానం

నెల్లికుదురు, జూన్ 13, ప్రభాతవార్త



ప్రభుత్వం జూన్ 2నుండి నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా జిల్లా కేంద్రం మహాబాద్‌లో మంగళవారం నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంను పురష్కరించుకుని స్ధానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవికి మంత్రి సత్యవతి రాథోడ్,మహాబాద్ ఎంపి మాలోతు కవిత,స్ధానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సతీమహాలక్ష్మితో పాటు పలువురి చేతుల మీదుగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**

**-ఎస్సై రమాకాంత్**

కోనరావుపేట,ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్సై రమాకాంత్ అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో యువతులు ఉత్సహంగా పాల్గొని, వివిధ రకాలుగా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ మహిళల్లో రాజకీయ చైతన్యంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే మహిళలు మహారాణులుగా ఎదుగుతారని అన్నారు. పురుషులతో పాటుగా ఇప్పటికే మహిళలు ముందుకు సాగుతున్నారని అన్నారు. అదేవిధంగా పురుషులకు సమానంగా యాభై శాతం రిజర్వేషన్ కూడా కల్పించిందన్నారు. మహిళలకు ఏదైనా సమస్యలు తలెత్తినప్పుడు నేరుగా పోలీస్‌లను సంప్రందించాలి, మహిళల రక్షణే ప్రధాన ధ్యేయంగా పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోకల రేఖ, ఎంపీపీ చంద్రయ్య,ఎంపీటీసీ చారీ, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,ఎంపీడీవో రామకృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంత కొనసాగుతున్న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సంప్లిమెంటరి పరీక్షలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్ సంప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి మోహన్ తెలిపారు.మంగళవారం జిల్లాలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనీఖి చేశారు. ఈ సందర్భంగా డిఐఈ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం 787 మందికి 742 మంది హాజరయ్యారు.45 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.రెండవ సంవత్సరం 115 మందికి 96 మంది హాజరయ్యారు.19 మంది గైర్హాజయ్యరని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గుకుండా చూడాలని అన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

కేసముద్రం, జూన్ 13, ప్రభాతవార్త



తెలంగాణా ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఆరోపించారు. కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎంతో ఆర్భాటంగా మహిళా దినోత్సవం నిర్వహిస్తున్న ప్రభుత్వం మహిళల కొరకు ఏం చేసిందో చెప్పాలన్నారు. పావలా వడ్డీ పేరుతో పొదుపు సంఘాల మహిళలను మోసం చేస్తున్నారన్నారు. పూర్తి మొత్తంలో వడ్డీ వసూలు చేస్తూ 75 శాతం తిరిగి ఇవ్వాల్సిన ప్రభుత్వం వాటిని ఇవ్వకుండా మాయమాటలు చెపుతున్నదన్నారు. మహిళలకు జిరో వడ్డీతో రుణాలు ఇస్తున్నామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అలాంటి రుణాలే ఇవ్వని విశయం నిజం కాదా అన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పొదుపు సంఘాల మహిళలకు అభయ హస్తం పథకం అమలు చేసి దాని ద్వారా మహిళలకు పెన్షన్ కూడా ఇవ్వడం జరిగిందని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పథకాన్ని ఎత్తివేసారని ఆరోపించారు. పైగా ఈ పథకం కింద మహిళలు ప్రభుత్వానికి జమ చేసిన మొత్తాన్ని ఇప్పటి వరకు వారికి తిరిగి చెల్లించలేదన్నారు. అభయహస్తం పథకం ఎత్తి వేయడం వల్ల పొదుపు సంఘాల మహిళలు బీమా సౌకర్యాన్ని కోల్పోయారన్నారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు, నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న విఓఎలకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని, తమకు కనీస వేతనాలు ఇవ్వాలని విఓఎలు సమ్మె చేస్తే అటువైపు కూడా కన్నెత్తి చూడని మంత్రులు, ఎమ్మెల్యేలు నేడు వారి సహకారంతో మహిళలను సమీకరించి మహిళా దినోత్సవాలను జరుపుకుంటూ సందడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సొమ్ముతో దశాబ్ది ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచారం చేసుకుంటున్న బిఆర్ఎస్‌కు అధికారులు పూర్తి స్థాయిలో వారికి సహకరిస్తూ కొమ్ముకాస్తున్న తీరును కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఈ సమావేశంలో మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ చందు, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు అయూబ్‌ఖాన్, పొలెపాక నాగరాజు, చిదురాల వసంతరావు, తోట సుధాకర్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

కన్నాయిగూడెం ప్రభాతవార్త:



మండలంలోని అధ్యాపకులు సమయపాలన పాటించాలని మండల విద్యా శాఖ అధికారి రాజేష్ అన్నారు. మండల పరిధిలో మండల పరిషత్, జిల్లా పరిషత్ మొత్తం 17 పాఠశాలలు ఉన్నాయని, రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 15 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఉన్నాయని అన్నారు. పాఠశాలలో మొత్తం 72 పోస్టులకు 53 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని అన్నారు. అలాగే సెకండ్ గ్రేడ్ టీచర్లలో 42 మందికి 32 మంది పనిచేస్తున్నారని అన్నారు. అలాగే ఉపాధ్యాయుల హాజరు ములుగు వెలుగు యాప్ ద్వారా పర్యవేక్షిస్తూ సమయపాలన పాటించేలా కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయులు ఎవరైనా సమయపాలన పాటించకుంటే సంబంధించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేతనాలను, ఆ రోజుకు నిలిపివేయాల్సిందిగా గతంలో కూడా ఆదేశాలు జారీ చేశాము. ఈ సంవత్సరం కూడా సమయపాలన పాటించని ఉపాధ్యాయులుపై పటిష్టంగా అమలు చేస్తామని అన్నారు. అలాగే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన రుణాత్మక విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని మండల ఎడ్యుకేషన్ అధికారి రాజేష్ అన్నారు. అలాగే మండలంలో ఆరు పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమం కింద ఎంపిక కావడం జరిగింది. అందులో ఎంపీపీ ఎస్ లక్ష్మీపురం, పాఠశాల ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఆరు పాఠశాలలో మౌలిక వసతులు, కరెంటు ఫర్నిచర్ బిల్డింగులు, కిచెన్ షెడ్, డిజిటల్ తరగతులు ద్వారా బోధన, కాంపౌండ్ వాల్, మరమ్మత్తులు, కొత్తవి కూడా నిర్మాణం చేపడుతున్నాము. త్వరలోనే మిగిలిన ఐదు పాఠశాలను కూడా ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామని అన్నారు. మండలంలో కేజీబీవీ బిల్గిండన నిర్మాణ పనులు కూడా పూర్తి దశకు చేరుకున్నాయి. నూతన భవనంతో ఈ విద్యా సంవత్సరమే కేజీబీవీ కూడా ప్రారంభిస్తామని తెలిపారు.

# పనిచేయని గ్రామపంచాయతీ నల్లాలు

## అనే కథనానికి స్పందించిన డిఆర్‌డిఏ మండల స్పెషల్ ఆఫీసర్: నాగపద్మజ

**వార్త కథనానికి స్పందన**

గోవిందరావుపేట ప్రభాతవార్త:



పసర రాంపూర్‌లో పది రోజులుగా త్రాగునీరు అందక పసర రాంపూర్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వార్త కథనంలో మంగళవారం రావడంతో డిఆర్‌డిఏ, మండల స్పెషల్ ఆఫీసర్ నాగ పద్మజ, ఎంపీఓ సాజిదా బేగంతో కలిసి పస్రా గ్రామంలో జాతీయ రహదారి 163వ రోడ్డు వర్క్‌లో నల్ల పైపులైన్లు దెబ్బతిన్న ప్రదేశాలను పసర గ్రామపంచాయతీ ఈఓ శరత్‌బాబుతో కలిసి పరిశీలించారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ నాగ పద్మజ మాట్లాడుతూ.. ఎండలు విపరీతంగా ఉన్నందున ఎక్కడ బావులలో కూడా నీరు ప్రజలకు అందుబాటులో ఉండదని, తక్షణమే దెబ్బతిన్న వాటర్ పైప్‌లను మరమ్మతుల చేసి ప్రజలకు నీటి కొరతలేకుండా చూడాలని వాటర్ పైపు మరమ్మత్తులు అయ్యేవరకు వాటర్ ట్యాంకులతో ప్రజలకు నీటిని అందించాలని ఈవో శరత్‌బాబుకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం నుండి గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్‌తో పాటు మరో ప్రైవేటు మంచినీళ్ళ ట్యాంకు ద్వారా పైప్‌లైన్‌లు దెబ్బతిన్న ప్రాంతాలకు ఈవో శరత్‌బాబు దగ్గరుండి త్రాగునీరు ప్రజలకు అందిస్తున్నారు. ఈవో శరత్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ .. రోడ్డు వర్క్‌ల ద్వారా మరియు కొత్తగా వేస్తున్న విద్యుత్ లైన్ ద్వారా వాటర్ పైపు లైణ్ల దెబ్బతిన్నాయని, అభ్యుదయ కాలనీ, రాజీవ్‌కాలనీలకు వెళ్ళే మిషన్ భగీరథ పైపులైన్, లోకల్ వాటర్ పైప్‌లైన్ల మరమ్మత్తులు బుధవారం పూర్తి చేసి ప్రతి ఒక్క ఇంటికి నీరు అందేలా చేస్తామని శరత్‌బాబు తెలిపారు.

# వాహనం నెంబర్ ప్లేట్‌కు ముసుగేలా..?

## -జిల్లా స్థాయిలో ఉన్న ఓ వైద్య అధికారి సఫారీ వాహనానికి వెనుక ఉన్న నంబర్ ప్లేట్‌కి నల్ల గుడ్డ కట్టడంలో మతాలబెంటి?

ములుగు రూరల్ ప్రభాతవార్త:



ఇది ప్రభుత్వ వాహనమా లేక అధికారుల యొక్క ప్రైవేటు వాహనమా నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్లు మూసివేసి వారి ఇష్టానుసారంగా వాడుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఏజెన్సీ ములుగు జిల్లాలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వాహనాలకే స్వయంగా నెంబర్ ప్లేట్లు పెట్టుకొని తిరుగుతుంటే కిందిస్థాయి అధికారులు మాత్రం వారి వాహనాల నెంబర్ ప్లేట్లను మూసివేసి వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా ఇలాంటి వాహనాలపై జిల్లా ఎస్పీ, రవాణా శాఖ అధికారులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని కోరుతున్నారు. ఈ ఒక్క వాహనమే కాదు ఓన్ ప్లేట్ మీద వెహికల్ మీద కూడా ఆన్ గౌట్ డ్యూటీ అని రాసి ఉన్నవారు కూడా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహానాలపై తక్షణమే తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించవలసిందిగా ములుగు ప్రజలు కోరుతున్నారు. అదే సామాన్యుడైతే వేల కొద్ది ఫైన్లు వేస్తున్న అధికారులకు మరి ఇలాంటి వాహనాలు కనబడట్లేవా అనే ప్రశ్నలు గుసగుసలు వినబడుతున్నాయి.

# తక్కువ ఖర్చుతో ఉత్తమ సాంకేతిక విద్యనభ్యసించడానికి ఉత్తమ మార్గం పాలిటెక్నిక్ విద్య

## – పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్




వేములవాడ, ప్రభాతవార్త :

అత్యంత తక్కువ ఖర్చుతో ఉత్తమ సాంకేతిక విద్యనభ్యసించడానికి ఉత్తమ మార్గం పాలిటెక్నిక్ విద్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్ అన్నారు. వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాలిక్వెస్ట్ పేరిట రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా తర్వాత వివిధ ప్రభుత్వరంగ, ప్రైవేటుశాఖల్లో ఉద్యోగం పొందవచ్చని, స్వయం ఉపాధి చేపట్టవచ్చని తెలిపారు. ఈ సెట్ ప్రవేశ పరీక్ష ద్వారా నేరుగా ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చన్నారు. పాలిటెక్నిక్ ద్వారా ఇంజనీరింగ్ విద్యతో మొత్తం ఆరు సంవత్సరాల సాంకేతిక పరిజ్ఞానం ఉంటుందని, ప్రయోగాత్మక విజ్ఞానం ఉత్తమ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండడం వల్ల ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఫీజు రీఎంబర్స్‌మెంట్ కూడా పూర్తి ఆరు సంవత్సరాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాఖాధిపతులు ప్రభాకరాచారి, కృష్ణ మనోహర్, రాములు, రవీందర్, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేములవాడ బిఆర్ఎస్ టికెట్ రేసులో చల్మెడ లక్ష్మీనరసింహారావు

## - టికెట్ ఇస్తే పోటీ చేస్తా

## - వ్యక్తిగత కార్యాలయాన్ని ప్రారంభించిన చలిమెడ



వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో మంగళవారం టిఆర్ఎస్ నాయకులు చలిమెడ లక్ష్మీనరసింహారావు వ్యక్తిగత కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చలిమెడ మాట్లాడుతూ వేములవాడ టిఆర్ఎస్ టికెట్ ఇస్తే తప్పకుండా పోటీలో నిలబడతానని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు చలిమెడ మెడికల్ కాలేజీ ద్వారా అనేక సేవలు అందిస్తున్నామన్నారు. రాజన్న ఆశీస్సులు ఉంటే ముందు ముందు మరెన్నో సేవలు చేసేందుకు సిద్దంగా ఉన్నాను.. అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే వారు పార్టీ కోసం పనిచేయాలన్నారు. టికెట్ తనకు కాకుండా చెన్నమనేని రమేష్‌బాబుకు ఇస్తే ఆయన తరపున ప్రచారం చేస్తానని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయం ప్రకారమే నడుచుకుంటానని తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్ ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యాలయ ప్రారంభానికి నియోజకవర్గంలోని సర్పంచులు ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు వేములవాడలో కార్యాలయాన్ని ప్రారంభించడంతో బిఆర్ఎస్ క్యాడర్లో చర్చ మొదలైంది. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ గదానందరావు, కౌన్సిలర్‌లు నిమ్మశెట్టి విజయ్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### రూ.2కోట్లతో పరారైన

# ప్రయివేటు పత్తి వ్యాపారి

### లబోదిబోమంటున్న రైతులు, అప్పులు ఇచ్చిన బాధితులు న్యాయం కోసం బస్టాండ్ వద్ద ధర్నా..

**చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త**

మండలంలోని జూకల్ గ్రామానికి చెందిని ప్రయివేటు పత్తి వ్యాపారి సురాబు శంకర్ రావు రూ.2కోట్లతో పరారైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. గత వారం రోజులుగా శంకర్ రావు ఇంటికి తాళం వేసి ఉండడంతో అనుమానం వచ్చిన బాధిత రైతులు ఇంటికి వెళ్లి చూసే సరికిఇ కాలి చేసిన ఇట్లు దర్శనమిచ్చిందని, ఆచూకీ కోసం ఆరా తీస్తే అడ్రస్ గల్లంతు అయ్యిందని వాపోయారు. శంకర్ రావు ఆచూకీ కనుగొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జూకల్ బస్టాండ్ వద్ద ధర్నా రాస్తారోకో చేపట్టారు. వివరాల్లోకి వెళితే..జూకల్ గ్రామానికి చెందిన సురాబు శంకర్ రావు అనే ప్రయివేటు వ్యాపారి రైతుల వద్ద వాయిదాల పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేపట్టేవాడని గ్రామస్థులు, రైతులు తెలిపారు. పత్తి కొనుగోళ్లతో పాటు రేషన్ బియ్యాన్ని అక్రమ వ్యాపారం సైతం చేస్తూ గ్రామంలో చాలా మంది వద్ద అప్పులు తీసుకున్నట్లు తెలిపారు. అప్పులు, కొనుగోలు చేసిన పత్తికి నెల రోజుల్లో డబ్బులు చెల్లిస్తానని నమ్మబలికి రైతుల వద్ద పత్తి, ప్రయివేటు అప్పులు రూ.2కోట్ల వరకు చేశాడని తెలిపారు. అయితే పత్తి వ్యాపారంలో మార్కెట్ ధర కంటే అదనంగా క్వింటాల్‌కు వేయి ధర పెట్టి వందల మంది రైతుల వద్ద పత్తి కొనుగోలు చేసి ఉన్న ఫలంగా శంకర్ రావు ఉడాయించడాని బాధిత రైతులు, అప్పులు ఇచ్చిన బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామ బస్టాండ్ వద్ద ధర్నా, రాస్తారోకో చేపట్టారు. శంకర్‌రావును పట్టుకొని తమకు రావాలసిన డబ్బులు ఇప్పించాలని భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ షా ఖాన్ రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. బాధితులు ససేమీర అనడంతో, నిందితున్ని పట్టుకొని బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటలను అక్రమ వడ్డీ వ్యాపారస్థుడికి అమ్మి మోసపోయామని, తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.



# ప్రోటో కాల్‌పేరుతో మహిళా కౌన్సిలర్‌కు అవమానం

### అలిగి సభ నుండి వెళ్లిపోయిన దార్ల రమాదేవి

**నర్సంపేట, జూన్ 13, ప్రభాతవార్త**

ఆ ప్రోటోకాల్ పేరుతో స్థానిక కౌన్సిలర్ దార్ల రమకు బంగపాటు కలిగింది. మాట్లాడమని మైకు చేతికి ఇచ్చి అంతలోనే మైక్ తీసుకోవడంతో మనసులో బాదపడుతూ కౌన్సిలర్ దార్ల రమ సభ నుంచి వెళ్లిపోయిన సంఘటన మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, వేలాది మంది మహిళలు చూస్తుండగానే జరిగింది. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణంలో మహిళా సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో తహసీల్దార్‌లతో పాటు ఐసిడిఎస్, ఐకేపి, మెప్మా శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు. సభ కార్యక్రమాలు నిర్వహిస్తున్న తహసీల్దార్ రాంమూర్తి పలువురిని ప్రసంగించాల్సిందిగా కోరుతున్న క్రమంలో మహిళా కౌన్సిలర్ల నుంచి దార్ల రమాదేవిని మాట్లాడాల్సిందిగా కోరగా ఆమె మౌత్ పట్టుకొని మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలోనే జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న కలగజేసుకొని తహసీల్దార్ వైపు చూస్తు ఏంటి సార్ ప్రోటోకాల్ పాటించేది ఉందా లేదా అనడంతోనే తహసీల్దార్ రమాదేవి చేతుల నుంచి మౌత్ తీసుకున్నారు. దీంతో మనస్థాపం చెందిన రమాదేవి, స్టేజిపై నుంచి అర్ధాంతరంగా పోతుండగా ఆమెను విలేకరులు పలకరించడంతో ప్రసంగించడానికి ప్రోటోకాల్ అవసరం అంటారా..! అలాంటప్పుడు తాను ఎందుకు ఉండాలంటూ వెళ్లిపోయింది. ఇదంతా స్థానిక ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఇతర అధికారులతో పాటు వేలాది మంది చూస్తుండగానే ఈ సంఘటన చోటుచేసుకోవడంతో అందరు ఒకరికొకరు గుసగుసలు పెట్టుకుంటున్నట్లు కనిపించింది. కనీసం కౌన్సిలర్ అర్ధాంతరంగా వెళ్లిపోతుంటే చూసారే తప్పా ఒక్కరు కూడా ఆమెను వారించలేదు. అనంతరం రమాదేవి ప్రభాతవార్తతో మాట్లాడుతూ జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న తనపై కక్ష కట్టి పలుమార్లు అవమానలకు గురి చేస్తుందని వాపోయింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో డివిజన్ స్థాయి మహిళా దినోత్సవాలు జరుగుతున్న క్రమంలో కబడ్డీ ఆటలో పట్టణ టీమ్‌కు అన్యాయం జరుగుతుంటే ఇదేమిటని పిఇటిలను ప్రశ్నిస్తుంటే పెద్ది స్వప్న కల్పించుకొని నువ్వు ఇక్కడ మాట్లాడాల్సిన అవసరం లేదు. ఆటలకు నీకు సంబంధం లేదు. నువ్వు కేవలం కౌన్సిలర్‌వు నాది తిండి, నా డబ్బులు, నా ఖర్చుతో పెట్టిస్తున్నానని నీవు ఇక్కడ నుండి వెళ్లిపో అని అవమానించడంతో తాను అక్కడ నుండి వెళ్లిపోయానని వాపోయింది. తీరా ఈ రోజు కూడా నీను ప్రసంగించే సమయంలోనే ప్రోటోకాల్ అంటూ తనను అవమాన పర్చిందని అన్నారు. నేను తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నాయకత్వంలో పనిచేశానని ఇన్ని అవమానాలు జరిగినా పెద్ది సుదర్శన్ అన్న కోసమే వార్డులో పనిచేస్తున్నాను తప్పా ఇలాంటి వారి కోసం కాదని తాను ఒక దళిత ప్రజాప్రతినిధిని అని కావాలని నాపై కక్ష సాధింపు చర్యతో ఇలా చేస్తుందని రమాదేవి వాపోయింది.











# గణపురంలో ఘనమైన మట్టి దందా..!

**పగలు, రాత్రి చెరువుల్లోనే ట్రాక్టర్‌లు, మిషనరీలు**
**ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.750 అధిక వసూళ్లు**
**చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఐబి అధికారులు**
**తహశీల్దార్‌కు చెప్పిన నో రెస్పాండ్..!**
**మండల వ్యాప్తంగా ఇదే తంతు**

**గణపురం, జూన్ 13, ప్రభాతవార్త**

గణపురం మడంలంలో మట్టి మాఫియా రోజు రోజుకు పెట్రేగిపోతుంది. పగలు, రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్‌లతో మిషనరీలు(జేసీబిలు) సహాయంతో యధేచ్ఛగా మట్టిని ప్రయివేటు వెంచర్‌లకు తరలిస్తు సోమ్ము చేసుకుంటున్నారు. ఈతంతు అంతా సంబంధిత అధికారుల అందరికీ తెలిసినా కానీ వాటిపై చర్యలు చేపట్టకపోవడంతో అధికారులకు మాముళ్ళ మత్తులో మునిగి పోతున్నారంటూ మండల ప్రజలు జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. గణపురం మండలంలో మొత్తం 10జేసిబీలతో చెరువులు కుంటలలో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నా అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదంటే వారి విధులు ఎలా నిర్వర్తిస్తున్నారె ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పట్టపగలు అక్రమ మట్టి రవాణా జరుగుతుంటే చోద్యం చూడడం ఏంటని జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇట్టి విషయమై స్థానిక తహశీల్దార్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీని ఎలాంటి స్పందన కనిపించడం లేదని పలువురు చర్చించుకోవడం గమనార్హం. ట్రాక్టర్ మట్టి ట్రిప్పుకు రూ.700అధిక డబ్బులు వసూలు చేస్తూ లక్షలాది రూపాయలను సంపాదించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి ట్రాక్టర్‌లతో మట్టి తరలిస్తుంటే గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ట్రాక్టర్‌ల వేగంకు ప్రయాణీకులు, బాటసారులు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకోస్తుందనే భయాందోళనకు గురౌతున్నారు. ట్రాక్టర్‌లకు సరైన పత్రాలు కూడా ఉండకుండా ఏకంగా మైనర్ బాలురలను డ్రైవర్‌లుగా నడుపుకుంటూ వారి మట్టి దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగించుకుంటున్నారని జనం చర్చించుకుంటున్నారు. ఈవిషయమై జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు చోద్యం చేసుకొని అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

